# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com





త్రైక్వాండోలో మహబూబ్ భాషా కుఆల్ ఇండియా పోలీస్ గేమ్స్ లో కాంస్య పథకం


కడప | సంపుటి:01 | సంచిక:121 | శుక్రవారం | మార్చి 21, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 5/-

published fromKadapa, Kakinada, Vijayawada, Ananthapuramu, Eluru Circulated at AndhraPradesh & Telangana


# ఎస్సీ వర్గీకరణపై మాట నిలబెట్టుకుంటున్నాం

### -ఎస్సీ వర్గీకరణ అమలుకు ప్రభుత్వం ముందడుగు

### -అసెంబ్లీలో కీలక ప్రసంగం చేసిన సీఎం చంద్రబాబు



ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను అమలు చేసే దిశగా సామాజిక న్యాయం కోసం తమ నిబద్ధతను నిరూపించుకుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అసెంబ్లీలో పేర్కొన్నారు. అంబేద్కర్, జగజ్జీవన్ రామ్, మహాత్మ జ్యోతిబా పూలే, ఎన్టీ రామారావు వంటి మహనీయులను స్మరించుకుంటూ ఎస్సీ వర్గీకరణను ముందుకు తీసుకువెళుతున్నామని, ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటున్నామని ప్రకటించారు. ఎస్సీ వర్గీకరణ ప్రతిపాదనపై ఏపీ అసెంబ్లీలో చర్చ సందర్భంగా సీఎం చంద్రబాబు ప్రసంగించారు.జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సైతం ఎస్సీ వర్గీకరణ ఆవశ్యకతను స్పష్టం చేశారని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సామాజిక న్యాయంలో భాగంగా ఎస్సీలకు వర్గీకరణ చేయాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారని చంద్రబాబు వెల్లడించారు. చరిత్రలో కొన్ని కులాలు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా వెనుకబడి ఉండటానికి గల కారణాలను విశ్లేషించిన అనంతరం, స్వాతంత్ర్యం వచ్చి 70 ఏళ్లు దాటినా అసమానతలు ఇంకా కొనసాగుతున్నాయన్న విషయం స్పష్టమవుతోందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు ఏవైనా కులాలు వెనుకబడిన వర్గాలుగా అనిపిస్తే వర్గీకరణ చేయొచ్చని సుప్రీంకోర్టు గతంలో తీర్పునిచ్చిందని చంద్రబాబు ఈ సందర్భంగా గుర్తు చేశారు.

మిగతా 2లో

# ఎస్సీ వర్గీకరణ ఈ స్థాయి వరకు వచ్చిందంటే అందుకు కారణం ఇద్దరు వ్యక్తులు

### -అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణపై చర్చ

### -ప్రసంగించిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

### -ఎస్సీ వర్గీకరణ కోసం చంద్రబాబు, మంద కృష్ణ ఎంతో కృషి చేశారన్న పవన్



ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

అసెంబ్లీ సమావేశాల్లో భాగంగాఎస్సీ వర్గీకరణ బిల్లుపై చర్చ జరిగింది. ఈ మేరకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ ఇక్కడి వరకు వచ్చేందుకు మందకృష్ణ మాదిగ, ఏపీ సీఎం చంద్రబాబు ముఖ్య కారణమని వెల్లడించారు. అనంతరం మందకృష్ణ మాదిగతో పాటు చంద్రబాబుకు అభినందనలు తెలిపారు.కాగా, మాదిగ అని చెప్పగలిగే గుండె ధైర్యం కలిగిన వ్యక్తి మందకృష్ణ మాదిగ అన్నారు. మాదిగ కులానికి వన్నె తెచ్చిన ఆయనను అభినందించారు. ఉమ్మడి ఏపీలో ఎస్సీ వర్గీకరణ ఉద్యమాన్ని మందకృష్ణ మాదిగ ప్రారంభించగా.. చంద్రబాబు ముందుకు తీసుకెళ్లారని అన్నారు.ఇదిలా ఉండగా, ఎస్సీ వర్గీకరణపై ఇప్పటికే ఎన్నో చర్చలు జరిపారని గుర్తు చేశారు. అంతేకాకుండా గత కొంతకాలంగా గుర్తింపు లేని కులాలపై సైతం విస్తృతంగా చర్చలు జరిగినట్లు చెప్పారు. ఈ విషయంలో చాలామంది దళిత మేధావులను కలిసినట్లు పవన్ కల్యాణ్ చెప్పుకొచ్చారు.ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కువగా మాల కులస్తులు ఉంటారని, తెలంగాణలో మాదిగలు ఉంటారన్నారు. అయితే పేరు చివరిన కులాల పేర్లను చేర్చేకోవడం అగ్రవర్ణాల్లోనే కనిపిస్తుందని, కానీ మంద కృష్ణ తన పేరుకు చివర మాదిగ కులం పేరు చేర్చుకోవడం గొప్ప విషయమన్నారు.ఒక్కో రాష్ట్రంలో ఒక్కో కులం ఎక్కువగా ఉంటుందని, ఆయా కులాల జనాభాలో తేడాలు ఉంటాయని తెలిపారు. కేంద్రం దృష్టికి ఎస్సీ వర్గీకరణ బిల్లును తీసుకెళ్లిన ఘనత ఏపీకి దక్కుతుందన్నారు. చంద్రబాబు హయంలో ఎన్డీఏ కూటమి తీసుకొచ్చిన ఈ ఎస్సీ వర్గీకరణ బిల్లుకు జనసేన మద్దతు తెలపడం అంగీకరిస్తున్నట్లు పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

# దొంగల్లా వచ్చి వెళ్లడం ఏంటి ?

### - వైఎస్సార్సీపీ సభ్యులపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఫైర్



2

# ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్లు... 22 మంది నక్సల్స్ మృతి!

# ఐ అండ్ పీఆర్ మాజీ కమిషనర్ విజయకుమార్ రెడ్డికి ఏసీబీ నోటీసులు

### -వచ్చే వారం విచారణకు రావాలంటూ.. ఈ మెయిల్ ద్వారానే కాక హైదరాబాద్‌లోని ఆయన నివాసానికి నోటీసులు

### -నిబంధనలకు విరుద్ధంగా వేల కోట్ల రూపాయల ప్రకటనలు జారీ చేశారన్న ఆరోపణలు

2






# నెల రోజుల్లో గ్రూప్-2, 3 నియామకాలు పూర్తిచేస్తాం -సీఎం రేవంత్

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-

రవీంద్ర భారతిలో 'కొలువుల పండుగ'కార్యక్రమం జరిగింది. పంచాయతీ రాజ్‌శాఖలో కారుణ్య నియామకాల కింద ఎంపికైన 922 మంది అభ్యర్థులకు ముఖ్యమంత్రి సీఎం రేవంత్‌రెడ్డి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నిరుద్యోగుల, అమరవీరుల ఆకాంక్షల ఫలితమే తెలంగాణ ఏర్పాటు అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం ఉద్యోగ నోటిఫికేషన్లు ఇచ్చి చేతులు దులుపుకున్నారని, నిరుద్యోగులను నట్టేట ముంచారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఏడాది పాలనలో 55 వేల ఉద్యోగ నియామకాలు చేశామని తెలిపారు.

స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు తెలంగాణలో మొదటిసారిగా 500 పైచిలుకు గ్రూప్ 1 ఉద్యోగాలు ఇచ్చింది తామేనని స్పష్టం చేశారు. 30, 40 రోజుల్లో గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3 ఉద్యోగాల నియామకాలు పూర్తిచేస్తామన్నారు.ప్రతిపక్షాలు ఉద్యోగ నియామకాలు అడ్డుకునేందుకు ఎన్ని ప్రయత్నాలు చేసినా అన్ని ప్రక్రియలు పూర్తి చేస్తున్నామన్నారు. నిరుద్యోగులు కోచింగ్ కేంద్రాల చుట్టూ తిరగనివ్వకూడదని నిర్ణయించామని, వెంటనే నోటిఫికేషన్లు, పరీక్షలు, ఫలితాలు విడుదల చేస్తున్నామని తెలిపారు. భవిష్యత్‌లో కూడా ఇదే కొనసాగిస్తామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఏ బాధ్యతలు విస్మరించిందో వాటిని తాము నెరవేరస్తున్నామని పేర్కొన్నారు. పది నెలల్లో తాము చేసిన పనులను 10 ఏళ్లలో మీరు ఎందుకు చేయలేదని ప్రశ్నించారు.

మిగతా 2లో

# సునీతా విలియమ్స్‌కు భారత రత్న ఇవ్వాలి - పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ

బెంగళూరు:8 రోజుల మిషన్ కోసం అని వెళ్లి దాదాపు 9 నెలల పాటు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో చిక్కుకుపోయిన భారత సంతతి నాసా వ్యోమగామి సునీతా విలియమ్స్, బచ్ విల్మోర్ సురక్షితంగా భూమికి చేరుకున్న విషయం తెలిసిందే. భారత కాలమానం ప్రకారం బుధవారం వేకువజామున 3.27 గంటలకు అమెరికాలోని ఫ్లోరిడా తీరంలో సముద్ర జలాల్లో దిగారు. వ్యోమగాములు సురక్షితంగా భూమికి చేరడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈ సందర్భంగా వ్యోమగాములను అభినందిస్తున్నారు.తాజాగా సునీత రాకపై పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ స్పందించారు. సునీత సురక్షితంగా భూమి మీదకు చేరడంపై హర్షం వ్యక్తం చేశారు. సునీతకు కేంద్ర ప్రభుత్వం భారత రత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు. బడ్జెట్ సమావేశాల సందర్భంగా అసెంబ్లీలో ఆమె మాట్లాడారు. సునీతా విలియమ్స్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. సునీత చాలా బాధలు భరించారని తెలిపారు. వ్యోమగాములను సురక్షితంగా భూమి మీదకు చేర్చేందుకు కృషి చేసిన రెస్క్యూ బృందానికి ధన్యవాదాలు తెలిపారు.గతంలో కల్పనా చావ్లా కూడా అంతరిక్ష కేంద్రానికి వెళ్లిందని, కానీ తిరిగి రాలేకపోయిందన్నారు. సునీతా విలియమ్స్ వెళ్లిన అంతరిక్ష నౌకలో కూడా ఏదో లోపం ఉందని తాను విన్నట్లు చెప్పారు. కల్పనా చావ్లా కూడా అదే సమస్యను ఎదుర్కొన్నారని, అందుకే సునీత, మరో ముగ్గురు వ్యోమగాములు చాలా నెలలుగా అక్కడే చిక్కుకుపోవాల్సి వచ్చిందన్నారు. సునీతా విలియమ్స్ భారత్ చెందిన వ్యక్తి అన్నారు. ఆమెకు భారతరత్న ఇవ్వాలని తాను కేంద్రాన్ని అభ్యర్థిస్తున్నానని దీదీ అన్నారు.



# 10వేల కానిస్టేబుల్ పోస్టులు

## భర్తీకి త్వరలోనే నోటిఫికేషన్



ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ఖాళీగా ఉన్న కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీకి త్వరలోనే నోటిఫికేషన్ విడుదల చేసి నియామకాలు చేపడుతామని హోం మంత్రి వంగలపూడి వనిత అసెంబ్లీలో వెల్లడించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 16,862 కానిస్టేబుల్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ఇందులో భాగంగానే తొలుత 6,100 పోస్టుల నియామకం పూర్తవుతుందని వెల్లడించారు. మిగిలిన 10,762 పోస్టుల భర్తీ కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు హోం మంత్రి చెప్పారు.ప్రభుత్వం నుంచి అనుమతి వచ్చిన వెంటనే కానిస్టేబుల్ రిక్రూట్ మెంట్ ప్రక్రియ మొదలుపెడుతామన్నారు. అలాగే పోలీస్ వెల్ఫేర్ విషయంపై ఆమె ప్రస్తావించారు.

అనుకోని ప్రమాదాల్లో పోలీసులు చనిపోతే రూ.10 నుంచి రూ15 లక్షల వరకు బాధిత కుటుంబానికి ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన వెల్లడించారు.అంతకుముందు వైసీపీకి చెందిన కొంతమంది ఎమ్మెల్యేలు అసెంబ్లీకి రాకుండా సంతకాలు చేయడంపై స్పీకర్ అసహనం వ్యక్తం చేశాడు. అనంతరం వైసీపీ ఎమ్మెల్యేలు సభకు వచ్చారా అని అసెంబ్లీలోనే సభ్యులను ప్రశ్నించారు. ఓ ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత గౌరవంగా సభకు హాజరుకావాలని సూచించారు. అంతేకానీ ఎవరికీ కనబడకుండా వైసీపీ సభ్యులు వచ్చి సంతకాలు చేసి వెళ్లిపోతున్నారని అన్నారు. ఇలా చేయడం మంచిదేనా? అని ప్రశ్నించారు. అసెంబ్లీకి రాకుండా వ్యవహరించడంపై అసహనం వ్యక్తం చేశారు.

2 శుక్రవారం మార్చి 21 2025

ప్రజాభూమి

## గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు

ప్రజాభూమి పలాస:

ప్రజాభూమి పలాస; వజ్ర కొత్తూరు మండలం అక్కుపల్లి ఎం జె పి గురుకుల పాఠశాలలో ఐదవ తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ జి. ప్రశాంతి బుధవారం తెలిపారు ఈనెల 25వ తేదీలోగా దరఖాస్తులు చేసుకోవాలని కోరారు ఏప్రిల్ 27వ తేదీన ప్రవేశ పరీక్ష ఉంటుందని పేర్కొన్నారు మరిన్ని వివరాలకు పాఠశాలలో సంప్రదించాలని కోరారు.



# ఎస్సీ వర్గీకరణపై మాట నిలబెట్టుకుంటున్నాం

మొదటిపేజీ తరువాయి

ఎన్నికల సమయంలో ఎన్డీఏ కూటమి వర్గీకరణకు కట్టుబడి ఉంటుందని ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నామని ఆయన స్పష్టం చేశారు. బుడగ జంగాల సమస్యను పరిష్కరించడానికి ఒక తీర్మానం చేసి కేంద్రానికి పంపి, కేంద్రం ఆమోదం తెలిపిన తర్వాత వారిని ఎస్సీ జాబితాలో చేర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు.జిల్లా వారీగా కేటగరైజేషన్ తీసుకురావడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, 2026లో జరగబోయే జనాభా లెక్కల సేకరణ తర్వాత ఈ ప్రక్రియను పూర్తి చేస్తామని పేర్కొన్నారు. అన్ని పార్టీలు సామాజిక న్యాయానికి కట్టుబడి ఉన్నాయని పేర్కొన్నారు.మంద కృష్ణ మాదిగ ఉద్యమం సమయంలో మాదిగల సమస్యలను గుర్తించి, జస్టిస్ రామచంద్ర రావు కమిషన్ వేసి, వారి సిఫార్సుల మేరకు నాలుగు కేటగిరీలుగా వర్గీకరించామని చంద్రబాబు నాయుడు తెలిపారు. దీనికి సంబంధించిన ఆర్డినెన్స్ జారీ చేసి, చట్టం కూడా తీసుకువచ్చామని గుర్తు చేశారు.జస్టిస్ ఉషా మెహ్రా కమిషన్ కూడా వర్గీకరణ అవసరమని సమర్థించిందని, ఇటీవల జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల ధర్మాసనం కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేసిందని తెలిపారు. ఆర్.ఆర్. మిశ్రా కమిషన్ సిఫార్సుల మేరకు ఎస్సీలను గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3గా వర్గీకరించామని, జనాభా, వెనుకబాటుతనం ఆధారంగా రిజర్వేషన్లు కల్పిస్తామని చంద్రబాబు వెల్లడించారు.ఈ సందర్భంగా కుల వివక్షత నిర్మూలనకు తెలుగుదేశం ప్రభుత్వం చేసిన కృషిని ఆయన వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎస్సీలు ఎదుర్కొంటున్న వివక్షను రూపుమాపడానికి అనేక జీవోలు జారీ చేశామని, ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేసి, బాధితులకు న్యాయం జరిగేలా చూశామని తెలిపారు.ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఎస్సీల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని, సామాజిక న్యాయం కోసం ఎన్టీ రామారావు చేసిన కృషిని స్మరించుకున్నారు. బాలయోగిని లోక్‌సభ స్పీకర్‌గా, ప్రతిభా భారతిని అసెంబ్లీ స్పీకర్‌గా చేసిన ఘనత తెలుగుదేశం పార్టీదని ఆయన అన్నారు. కాకి మాధవరావును చీఫ్ సెక్రటరీగా నియమించామని గుర్తు చేశారు.రాష్ట్రపతిగా కె.ఆర్. నారాయణన్, అబ్దుల్ కలాంలను ఎన్నుకోవడంలో తెలుగుదేశం పార్టీ కీలక పాత్ర పోషించిందని చంద్రబాబు అన్నారు. ఎన్డీఏ కూటమి సామాజిక న్యాయానికి కట్టుబడి ఉందని, భవిష్యత్తులోనూ ఈ దిశగా కృషి చేస్తామని స్పష్టం చేశారు.తూర్పు కాపులకు కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వడం లేదన్న సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. జనసేన, బీజేపీలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. నూతన సంవత్సరంలో పి-ఫోర్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని, దీని ద్వారా సమాజంలో పేదరికాన్ని నిర్మూలించడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.చివరగా, ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కులాల జాబితాలో బుడగ జంగం కమ్యూనిటీని చేర్చాలని కోరుతూ ప్రభుత్వం ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టింది, దీనిని సభ ఏకగ్రీవంగా ఆమోదించింది.

# నెల రోజుల్లో గ్రూప్-2, 3 నియామకాలు పూర్తిచేస్తాం

మొదటిపేజీ తరువాయి

కేసీఆర్ కుటుంబ సభ్యులను ప్రజలు తిరస్కరిస్తే, ఆయన వెంటనే వేరే పదవులు ఇచ్చారని, మరి ఈ పదేళ్లల్లో ఇంటి పెద్దను కోల్పోయిన బాధలో ఉన్న కుటుంబానికి కారుణ్య నియామకం ఎందుకు చేపట్టలేదని నిలదీశారు. తెలంగాణలో 25 లక్షల మంది రైతులకు రూ.20 వేల కోట్ల రుణమాఫీ చేశామని, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించామని తెలిపారు. 1000 ఆర్టీసీ బస్సులను అందించి వ్యాపారులుగా మార్చామని పేర్కొన్నారు.43 లక్షల మంది మహిళలకు రూ.500 కే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నామని చెప్పారు. హాస్టల్ విద్యార్థులకు డైట్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచామన్నారు. 59 వేల ఉద్యోగ నియామకాలు ఇచ్చినట్లు స్పష్టం చేశారు. ఒక్క ఏడాదిలో తాను చేశానని తెలిపారు. ప్రజలు తనపై కోపంగా ఉన్నారని ప్రతిపక్షాలు అనడం విడ్డూరంగా ఉందన్నారు. ఇన్ని పనులు, సంక్షేమ పథకాలు చేసినందుకు తనపై కోపంగా ఉన్నారా అని విపక్షాలను ప్రశ్నించారు. రాజకీయ నాయకులు మాత్రమే మారారని, అధికారులు మాత్రం వారేనని.. తాను ఒక్కసారి ఆర్డర్స్ ఇస్తే వారందరినీ లోపల వేస్తారని తెలిపారు. కానీ తాను కేసీఆర్ లాగా నియంత పనులు చేయలేనని స్పష్టం చేశారు. తనకు ఎవరితో ఎలా ప్రవర్తించాలో తెలుసన్నారు. గత పాలకులకు లేని విజ్ఞత తమకు ఉందన్నారు. సచివాలయానికి రాని కేసీఆర్‌కు పరిపాలనపై పట్టు ఉంటుందా? రోజుకు 18 గంటలు పనిచేసే తనకు, తన మంత్రులకు పట్టు ఉంటుందా అని సీఎం రేవంత్ ప్రతిపక్షాలను ప్రశ్నించారు.

## ఐ అండ్ పీఆర్ మాజీ కమిషనర్ విజయకుమార్ రెడ్డికి ఏసీబీ నోటీసులు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ఐ అండ్ పీఆర్ మాజీ కమిషనర్ తుమ్మా విజయ్‌కుమార్ రెడ్డికి ఏసీబీ నోటీసులు జారీ చేసింది. గత ప్రభుత్వ హయాంలో ఆయన జగన్ మీడియా, వైసీపీ అనుకూల మీడియా సంస్థలకు నిబంధనలకు విరుద్ధంగా వందల కోట్ల రూపాయల ప్రకటనలు ఇచ్చి ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేశారనే ఆరోపణలు ఉన్నాయి.ఈ వ్యవహారంపై కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విచారణకు ఆదేశించింది. విజిలెన్స్ నివేదిక ఆధారంగా ఏసీబీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టింది. ఈ క్రమంలో విచారణ నిమిత్తం ఏసీబీ నోటీసులు జారీ చేసింది.వచ్చే వారం గుంటూరులోని ఏసీబీ కార్యాలయానికి విచారణకు హాజరుకావాలని నోటీసులో పేర్కొంది. నోటీసులను ఈ-మెయిల్ ద్వారా పంపడంతో పాటు హైదరాబాద్‌లోని ఆయన నివాసానికి కూడా ఏసీబీ అధికారులు పంపించారు. ప్రస్తుతం ఆయన కోల్‌కతాలో పని చేస్తున్నారు.

## పలాస లోమధ్యాహ్నం భోజన పథకం ఎంపీడీవో తనకి

ప్రజా భూమి పలాస: పలాస మండల పరిధిలో కొత్తూరు ప్రభుత్వ ట్రైబల్ వెల్ఫేర్ స్కూలులో మధ్యాహ్నం భోజన పథకాన్ని ఎంపీడీవో కె. వసంత కుమార్ గురువారం అకాస్మిక తనిఖీ చేశారు. అనంతరం పిల్లలతో కలిసి భోజనం చేశారు. భోజనం రుచిగా వేడిగా పెట్టాలని సూచించారు. పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఓపి ఆర్ డి ఎం. వైకుంఠ రావు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# ఛత్తీసగఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్లు... 22 మంది నక్సల్స్ మృతి!

**-ఛత్తీస్‌గఢ్‌లో భద్రతా బలగాలు, మావోయిస్టులకు మధ్య ఎదురుకాల్పులు**

**-బీజాపూర్, కాంకెర్ జిల్లాలో రెండు ఎన్‌కౌంటర్లలో 22 మంది మావోల హతం**

**-నక్సలైట్ల దాడిలో ఓ జవాను మృతి**

**-ఘటనాస్థలి నుంచి తుపాకులు, భారీగా పేలుడు పదార్థాల స్వాధీనం**



ఛత్తీస్‌గఢ్ : బీజాపూర్ అడవులు మరోసారి కాల్పుల మోతతో దద్దరిల్లాయి. భద్రతా బలగాలు, మావోయిస్టులకు మధ్య జరిగిన రెండు వేర్వేరు ఎన్‌కౌంటర్లలో 22 మంది నక్సలైట్లు హతమయ్యారు. బీజాపూర్‌లో 18మంది, కాంకెర్ ప్రాంతంలో నలుగురు మావోయిస్టులు మరణించినట్లు అధికారులు తెలిపారు. ఈ ఎదురుకాల్పుల్లో జిల్లా రిజర్వ్ గార్డ్‌కు చెందిన ఒక జవాను అమరుడైనట్లు పేర్కొన్నారు.బీజాపూర్ - దంతెవాడ జిల్లాల సరిహద్దులో ఉన్న గంగలూరు పరిధి అండ్రి అడవుల్లో పెద్దఎత్తున మావోయిస్టులు ఉన్నారనే సమాచారం వచ్చింది. దీంతో జిల్లాల నుంచి సంయుక్త బలగాలు గురువారం ఉదయం 7గంటల నుంచి అడవుల్లో కూంబింగ్ ఆపరేషన్ చేపట్టాయి. ఈక్రమంలో ఇరువర్గాల మధ్య భారీ ఎదురుకాల్పులు జరుగుతున్నాయి. ఈ కాల్పుల్లో మావోయిస్టులకు భారీ నష్టం వాటిల్లినట్లు అధికారులు వెల్లడించారు. ఈ కాల్పుల్లో మావోయిస్టులకు భారీనష్టం వాటిల్లినట్లు అధికారులు వివరించారు. ఘటనాస్థలిలో 18 మంది నక్సల్స్ మృతదేహాలతో పాటు తుపాకులు, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. బీజాపూర్ ఎదురుకాల్పుల్లో ఓ జవాను కూడా ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు వెల్లడించారు.ఇక, ఇదే సమయంలో కాంకెర్ జిల్లాలోనూ ఎన్‌కౌంటర్ జరిగింది. ఇక్కడ డీఆర్‌జీ, బీఎస్ఎఫ్ సిబ్బంది సంయుక్తంగా జరిపిన ఆపరేషన్‌లో నలుగురు మావోయిస్టులు హతమయ్యారు. రెండు జిల్లాల్లోనూ ప్రస్తుతం యాంటీ-నక్సల్స్ ఆపరేషన్ కొనసాగుతోందని అధికారులు తెలిపారు. మరణాల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం.

# దొంగల్లా వచ్చి వెళ్లడం ఏంటి ?

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

అసెంబ్లీలో సభ్యుల హాజరుపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు కీలక వ్యాఖ్యలు చేశారు. వైఎస్సార్సీపీ సభ్యుల తీరుపై అయ్యన్నపాత్రుడు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. వైఎస్సార్సీపీ సభ్యులు దొంగల్లా వచ్చి సంతకాలు పెట్టిపోతున్నారంటూ మండిపడ్డారు. సమావేశంలో 25 ప్రశ్నలకు సమాధానాలు రాలేదని అన్నారు. ప్రతిపక్ష సభ్యులు ప్రశ్నలు రాయడం వల్ల మెంబర్లు వాటిని అడగడానికి ఇబ్బంది వస్తోందని అన్నారు. ఇది సమంజసం కాదన్న స్పీకర్ ప్రశ్నలు అడగడానికి వారు సభలో ఉండడం లేదని ఇది చాలా దురదృష్టకరమని అన్నారు. వైఎస్సార్సీపీ సభ్యులు సభకు రావాలని, ఎన్నికయిన సభ్యులు సగౌరవంగా సభకు రావాలని సూచించారు.ఎవరికీ కనిపించకుండా ఆ సభ్యులు వచ్చి దొంగల్లా సంతకాలు పెట్టి వెళ్లిపోతున్నారని అయ్యన్న పాత్రుడు విమర్శించారు. ప్రజలు సభ్యులుగా ఎన్నుకుంటే ఎందుకు ముఖం చాటేస్తున్నారని నిలదీశారు. దొంగల్లా వచ్చి సంతకాలు చేసి వెళ్లడం ఏంటని ప్రశ్నించారు. హాజరు పట్టికలో సంతకాలు చేసి సభకు రాకపోవడం వారి గౌరవాన్ని పెంచదని స్పష్టం చేశారు. వై బాల నాగిరెడ్డి, తాటిపర్తి చంద్రశేఖర్, రేగం మత్స్యలింగం, విరూపాక్షి, దాసరి సుధ, అమరనాథ రెడ్డి, విశ్వేశరరాజులు ఇలా సంతకాలు చేసి వెళ్లిపోతున్నారని అన్నారు. గవర్నర్ ప్రసంగం తరువాత వేర్వేరు రోజుల్లో వీరు సంతకాలు చేసి వెళ్లినట్టు తెలుస్తోందని అన్నారు. ఓట్లేసిన ప్రజలకు ఇలా చేసి తలవంపులు తేవద్దని అయ్యన్నపాత్రుడు హితవుపలికారు.



# గత ప్రభుత్వ నిర్వాకం..94 కేంద్ర పథకాలు ఆగిపోయాయి: మంత్రి పయ్యావుల



ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-


కేంద్రం నుంచి వచ్చిన నిధుల్ని గత ప్రభుత్వ హయాంలో 100 శాతం డైవర్షన్ చేశారని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఆరోపించారు. కేంద్ర పథకాలపై మండలిలో ప్రశ్నోత్తరాల్లో ఆయన సమాధానం ఇచ్చారు. రూ. 4350 కోట్ల కేంద్ర వాటాను డైవర్ట్ చేసేశారన్న మంత్రి పయ్యావుల దీని వల్ల వాడేసిన నిధులతో పాటు రాష్ట్రవాటా కూడా చెల్లించాల్సి వచ్చిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను వినియోగించుకోకపోవటం వల్ల ప్రత్యక్షంగా పరోక్షంగా రాష్ట్రానికి నష్టం జరిగిందని మంత్రి తెలిపారు.కేంద్ర నిధులు డైవర్షన్ చేయటం వల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ కూడా నెమ్మదించిందని మంత్రి పయ్యావుల అన్నారు. గత ప్రభుత్వ నిర్వాకం కారణంగా 94 పథకాలు ఆగిపోతే ప్రస్తుతం 74 పథకాలను పునరుద్ధరించామని తెలిపారు. కేంద్రం ఇప్పటికే కొన్ని పథకాలను నిలిపేసిందని వివరించారు. ఏడాది పాటు కేంద్ర పథకాలు నిలిచిపోవటం వల్ల ఉద్యోగాలు, పన్నులు ఇలా వివిధ రకాల నష్టాలు కలిగాయని స్పష్టం చేశారు.నిధుల డైవర్షన్ కింద కేవలం పెనాల్టీల కిందే రూ.350 కోట్లు చెల్లించాల్సి వస్తోందని వెల్లడించారు. ప్రస్తుతం కేంద్రం అందించే 194 పథకాలను నిర్వహిస్తోందని ప్రాధాన్యత కింద 74 పథకాలను రివైవ్ చేశామని మంత్రి పయ్యావుల కేశవ్ సమాధానం ఇచ్చారు.

# రూ. 1210 కోట్లతో ఎంజేపీ స్కూళ్లకు సొంత భవనాలు

## బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

అసెంబ్లీ ప్రశ్నోత్తరాల్లో సభ్యులు అడిగిన ప్రశ్నలకు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత సమాధానమిచ్చారు. రాష్ట్రంలో అద్దె భవనాల్లో ఉంటున్న ఎంజేపీ స్కూళ్లకు సొంత భవనాల నిర్మాణం చేపట్టాలన్నారు. ముందుగా 28 భవనాలకు రూ. 1210 కోట్లతో సొంత భవనాలు నిర్మించాలని నిర్ణయించామని ఈ మేరకు ప్రతిపాదనలు కూడా చేశామన్నారు. రాష్ట్రంలో మిగిలిన ఎంజేపీ స్కూళ్లకు కూడా అంచెలంచెలుగా సొంత భవనాలు నిర్మించనున్నామన్నారు. ఆయా జిల్లా కలెక్టర్లకు ఇప్పటికే సొంత భవనాల నిర్మాణానికి స్థలాలు కేటాయించాలని లేఖలు రాశామని మంత్రి వివరించారు.రాష్ట్రంలో గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసిన ఘనత ఎన్టీఆర్‌దేనని గుర్తుచేశారు. బీసీ బిడ్డల విద్యకు ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందన్నారు. రాష్ట్ర విభజనకు ముందు రాష్ట్రంలో 41 గురుకుల పాఠశాలల ఉన్నాయన్నారు. 2014-19 మధ్య 65 గురుకులాలను అప్పటి టీడీపీ ప్రభుత్వం మంజూరు చేస్తే, గత ప్రభుత్వం కేవలం 2 గురుకులాలను మాత్రమే మంజూరు చేసిందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న 108 ఎంజేపీ స్కూళ్లలో 106 స్కూళ్లను టీడీపీ ప్రభుత్వాలే మంజూరు చేశాయన్నారు.రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాల్లో గురుకుల స్కూళ్లు ఏర్పాటు అంశాన్ని పరిశీలిస్తున్నామన్నారు. కొండపల్లి ఎంజేపీ స్కూల్‌కు ఆనుకుని పోలీసు శాఖకు చెందిన ఎకరా స్థలాన్ని బీసీ బిడ్డల కోసం కేటాయించాలని హోం మంత్రి అనితను మంత్రి సవిత కోరారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో 'ఉల్లాస్' పథకంలో భాగంగా ఉమ్మడి కృష్ణా జిల్లాలో అక్షరాస్యత పెంపుదలకు కృషి చేస్తున్నామని మంత్రి సవిత వెల్లడించారు.



# గేట్ -2025 ర్యాంకుల్లో ఆర్జియూకేటీ ప్రతిభ

**- మరింత మంది విద్యార్థులు అర్హత సాధించేందుకు కృషి**

**- ఆర్జియూకేటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ అమరేంద్ర కుమార్**



ప్రజాభూమి, వేంపల్లె

గేట్ -2025 ర్యాంకుల్లో ఆర్జియూకేటీ పరిధిలోని నూజివీడు, ఇడుపులపాయ, శ్రీకాకుళం, ఒంగోలు ట్రిపుల్ ఐటీల విద్యార్థులు ప్రతిభ చూపినట్లు ఆర్జియూకేటీ రిజిస్ట్రార్, నూజివీడు డైరెక్టర్ ప్రొఫెసర్ అమరేంద్ర కుమార్ వెల్లడించారు. సుమారు 400 మంది విద్యార్థులు ఐఐటి రూర్కీ నిర్వహించిన గేట్ -2025 పరిక్షల్లో అధ్భుత ర్యాంకింగ్ సాధించారని, వీరిలో 30 మంది పైగా విద్యార్థులు వెయ్యి లోపు ర్యాంకులు సాధించడం విశేషమైన్నారు. అలాగే నూజివీడు క్యాంపస్ కీ చెందిన అశోక్ అమిరెడ్డి కెమికల్ ఇంజనీరింగ్ విభాగంలో జాతీయ స్థాయి 12వ ర్యాంకు సాధించి, ఆర్జియూకేటీకు గొప్ప ప్రతిష్ట తెచ్చినట్లు కొనియాడారు. ఈ ప్రతిభకు, విజయానికి ప్రధాన కారణంగా యూనివర్సిటీ చేపట్టిన గేట్ -2025 సపోర్ట్ కార్యక్రమం అని సెంట్రల్ లైబ్రరీ కోఆర్డినేటర్, హయ్యర్ ఎడ్యుకేషన్ అండ్ కంపెటేటీవ్ ఎగ్జామ్స్ సెల్ కోఆర్డినేటర్ రామకృష్ణ తెలిపారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఆర్జియూకేటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎం.విజయ కుమార్, రిజిస్ట్రార్ అమరేంద్ర కుమార్ అభినందించారు. పరిక్ష శిక్షణకు తోడ్పిన ఇఇటీపి సెల్ డీన్ పి.శ్యామ్ కీ కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే వచ్చే విద్యా సంవత్సరం నుండి మరింత మంది విద్యార్థులు గేట్ లో అర్హత సాధించేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించనున్నట్లు రిజిస్ట్రార్, నూజివీడు డైరెక్టర్ ప్రొఫెసర్ అమరేంద్ర కుమార్ తెలిపారు.

# తాగునీటి సమస్యపై దృష్టి సారిస్తాం

**- టిడిపి జిల్లా కార్యదర్శి జయరామిరెడ్డి - నీటి ఎద్దడి నివారణకు కృషి**

ప్రజాభూమి, వేంపల్లె



తాగునీటి సమస్యపై దృష్టి సారిస్తామని టిడిపి జిల్లా కార్యదర్శి సింగారెడ్డి జయరామిరెడ్డి అన్నారు. గురువారం స్థానిక ఎస్సీ కాలనీలో తాగునీటి ఎద్దడి తలెత్తడంతో ఆయన సొంత నిధులతో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేశారు. దీంతో ఆ కాలనీ ప్రజలు హర్షం వ్యక్తం చేసి, కృతజ్ఞతలు తెలియజేశారు. వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక దృష్టి సారించి, పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. త్వరలోనే శాస్వత పరిష్కారానికి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ బిటెక్ రవి దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువనేత సింగారెడ్డి శివకృష్ణారెడ్డి, ఆదిత్య రెడ్డి, హరికుమార్ రెడ్డి, వెంకటేష్, సురేష్, ప్రసాద్ రెడ్డి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఒంటిమిట్ట రైల్వే స్టేషన్ ఆధునీకరించాలి- రైళ్లు ఆగేలా చర్యలు తీసుకోవాలి

**- ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి**

ప్రజాభూమి, వేంపల్లె



చెన్నై-ముంబై రైలు మార్గంలో ఉన్న ఒంటిమిట్ట రైల్వే స్టేషన్ ను ఆధునీకరించాలని, అన్ని రైళ్లను ఆగేలా చర్యలు తీసుకోవాలని ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి అన్నారు. ఒంటిమిట్టలో అతి పురాతనమైన శ్రీ కొదండ రామస్వామి దేవాలయం ఉందని, ఒంటిమిట్ట రెండో అయోధ్యగా పేరుగాంచినట్లు తెలిపారు. శ్రీరామ భక్తులు నిత్యం తండోప తండాలుగా వస్తుంటారని, రాష్ట్ర ప్రభుత్వం శ్రీరామ నవమి ఉత్సవాలు నిర్వహిస్తుందన్నారు. ఒంటిమిట్టలో రైల్వే స్టేషన్ ఉన్నప్పటికీ రైళ్లు ఆగనందున భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ఈ మార్గంలో ప్రతి రోజూ దాదాపు 60 రైళ్లు పోతుంటాయని, కేవలం రెండు రైళ్లు మాత్రమే ఆగుతాయన్నారు. దీనిపై రైల్వే శాఖ, టిటిడి అన్ని రైళ్లను ఆగేలా చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# సాయినాధునికి ప్రత్యేక పూజలు- అన్నదాన కార్యక్రమం

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలోనిపార్నపల్లి రోడ్డు సమీపం లో కొలువై ఉన్న మొట్టమొదటి షిరిడి సాయిబాబా ఆలయంలో గురువారాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఉదయాస్తమాన స్వామివారికి ఆలయ అర్చకులు మురళి స్వామి పంచామృత అభిషేకం సహస్రనామార్చన ప్రత్యేక అలంకరణ మంగళహారతులు తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనాన్ని కలిగించారు. అనంతరం ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య మాట్లాడుతూ ఎంతో పురాతనమైన ప్రసిద్ధిగాంచిన పులివెందులలో మొట్ట మొదట కొలువై ఉన్న శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో ప్రతి గురువారం భక్తుల సహాయ సహకారాలతో పెద్ద సంఖ్యలో అన్నదాన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, స్వామివారిపై ఎంతో నమ్మకము తో ఆలయానికి వచ్చి భక్తులు తమ ముక్కులు చెల్లించుకుని పూజలు నిర్వహించడం జరుగుతోం దని తెలియజేశారు . అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాయి సేవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 24న మాతా గోవిందమాంబ ఆరాధన మహోత్సవం

ప్రజాభూమి:బ్రహ్మంగారి మఠం



ప్రపంచ ప్రఖ్యాతి మహనీయులు భూత భవిష్యత్ వర్తమాన కాలజ్ఞాన సృష్టికర్త జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి సహ ధర్మ చారిని శ్రీ మాత గోవింద మాంబ ఆరాధన మహెరీత్సవములు ఈనెల 24వ తేదీన బ్రహ్మంగారి మఠము నందు అత్యంత వైభవోపేతంగా నిర్వహించడం జరుగుతుందని వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మఠం ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ మేనేజర్ ఈశ్వరయ్యా చారి తెలియజేశారు 24వ తేదీన ప్రాతః కాలం నుండి సుప్రభాత సేవలతో పూజా కార్యక్రమాలు మొదలై అమ్మవారికి ప్రత్యేక అభిషేక కార్యక్రమాలు అన్నదాన కార్యక్రమాలు రాత్రి ఆలయ ప్రాంగణంలో హరి భజన కార్యక్రమం తదువరి గ్రామోత్సవంనిర్వహించడం జరుగుతుందని వారు తెలియజేశారు కావున వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి భక్తులు పురప్రజలు ఈ ఆరాధన మహోత్సవంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని వారు తెలియజేశారు.

# పిఠాపురం రైల్వే స్టేషన్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటం

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంపిఠాపురం పట్టణం, కొత్తగా నిర్మించిన రైల్వే స్టేషన్ లో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని ఆవిష్కరించడ మైనది. చిత్రపటానికి పూలమాలు అర్పించిన, ఈ కార్యక్రమంలోపి.నాగబాబు పిఠాపురం రైల్వే స్టేషన్ సూపరింటెండెంట్కె వి గిరి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఆంధ్రప్రదేశ్ మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు గుబ్బల రాజు, బిసి నాయకులు పి.నాగేశ్వర్రావు,పి.హరిబాబు మాల మహానాడు కార్యకర్తలు ముంజవరపు కృపానందం, బందిలి సూరిబాబు, మానుకొండ మహేష్, బొల్లం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి మట్టి రేణువూ.. వర్షపు చినుకూ మన మనుగడకు ఆధారం

**- ప్రకృతి వ్యవసాయాన్ని ఓ ఉద్యమంగా ముందుకు తీసుకెళ్లాలి**

**- ఖరీఫ్ కార్యాచరణ సమావేశంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:



మన మనుగడకు ప్రతి మట్టి రేణువూ.. వర్షపు చినుకూ ఆధారమేనని.. ప్రకృతి వ్యవసాయాన్ని జిల్లాలో ఉద్యమంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపైనా ఉందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.గురువారం కలెక్టరేట్లో కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన ప్రకృతి వ్యవసాయం-ఖరీఫ్ కార్యాచరణ ప్రణాళికపై సమన్వయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రసాయన పురుగు మందులు, ఎరువులు నెమ్మదినెమ్మదిగా మనిషి ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతాయని.. సాగులో సేంద్రియ ఎరువులు, జీవ ఉత్ప్రేరకాలు, కషాయాలు/ద్రావణాలు తదితరాల వినియోగం వల్ల ఆరోగ్యకరమైన వ్యవసాయ ఉత్పత్తులు చేతికందుతాయని కలెక్టర్ వివరించారు. ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్లోనూ రైతులకు సాయపడాలని అధికారులకు సూచించారు. ప్రతి గ్రామంలో రైతులను ప్రకృతి వ్యవసాయం దిశగా ప్రోత్సహించాలని, శాస్త్రీయ ఆధారాలతో అపోహలను తొలగించాలన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలను ప్రకృతి సాగు దిశగా చేయిపట్టి నడిపించాలని.. అవసరమైన సహాయ సహకారాలు అందించాలన్నారు. ర్యాలీలు, పొలం సందర్శనలు, ఇప్పటికే ప్రకృతి వ్యవసాయాన్ని విజయవంతంగా చేస్తున్న రైతులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. స్వర్ణాంధ్ర విజన్ - 2047లోనూ ప్రకృతి సాగు భాగంగా ఉందని.. జీరో బడ్జెట్ ప్రకృతి వ్యవసాయ (జెడ్బీఎన్ఎఫ్) విధానాలు నేలసారం తగ్గకుండా. పంటకు సత్తువనిస్తాయని, తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు వస్తాయన్నారు. ప్రకృతి విపత్తులు, వాతావరణ మార్పులనూ తట్టుకునే సామర్థ్యం ఈ విధానాల పంటలకు ఉంటుందన్నారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం చేయూతతో నిమ్మ, సపోటా, డ్రాగన్ ఫ్రూట్, ఆపిల్ బేర్, దానిమ్మ తదితర పండ్ల తోటలతో పాటు పూల సాగు వంటి 19 రకాల ఉద్యాన పంటలను చేపట్టవచ్చన్నారు. తోటల పెంపకానికి గుంతలు తీయడం, మొక్కల కొనుగోలు, మొక్కలు నాటడం, పాదులు తీయడం తదితరాలకు అవసరమయ్యే ఖర్చులను ఉపాధి హామీ పథకం ద్వారా పొందొచ్చని.. ప్రతి గ్రామంలోనూ ఇప్పుడున్న వారికి అదనంగా పదిమందిని ఈ ఉద్యాన పంటలు దిశగా నడిపించాలని ఆదేశించారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయంతో పాటు పంట కుంటలు, ఉపాధి హామీ పథకంతో ఉద్యాన పంటల సాగు తదితరాలపై అవగాహన కల్పించాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో వ్యవసాయ రంగ వృద్ధిని ఆరు శాతం నుంచి 15 శాతానికి తీసుకెళ్లేందుకు అధికారులు కృషిచేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో భాగంగా ప్రకృతిసాగుతో ముందుకెళ్తున్న రైతులు వెంకట గురుప్రసాద్ (నున్న), శ్రీనివాస్‌రెడ్డి (రెడ్డిగూడెం)లను కలెక్టర్ సత్కరించారు.కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి, ప్రకృతి వ్యవసాయం ప్రాజెక్టు మేనేజర్ డీఎంఎఫ్ విజయకుమారి, డ్వామా పీడీ ఎ.రాము, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు కల్పన, జిల్లా ఉద్యాన అధికారి పి.బాలాజీ కుమార్, మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు అధికారి పి.ఎం.సుభాని, జిల్లా ప్లాంటేషన్ మేనేజర్ కె.ఉషారాణి, ఏటీఎంఏ పీడీ యు.నరసింహారావు, డీఆర్‌డీఏ ప్రాజెక్టు మేనేజర్ ఎస్.కిరణ్ కుమార్, ఏపీ కమ్యూనిటీ మేనేజ్డ్ నేచురల్ ఫార్మింగ్ (సీఎన్ఎఫ్) అధికారులు, సిబ్బంది డి.జాన్, జీవీఎస్ జానకమ్మ, బి.ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు మహెూన్నతంగా రాణించాలి.

**-మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్**

ప్రజాభూమి, హిందూపురం టౌన్



మహిళలు మహెూన్నతంగా రాణించాలని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ పేర్కొన్నారు. మహిళా దినోత్సవం పక్షోత్సవంలో భాగంగా గురువారం పట్టణంలోని మోడల్ కాలనీలో ఓంకార సమైక్య, మదర్ థెరీసా మహిళా సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, సెంట్రల్ సీడ్స్ డైరెక్టర్ రమేష్ రెడ్డి, బీసీ సెల్ కన్వీనర్ దుర్గా నవీన్, వార్డ్ కౌన్సిలర్ అంజలి రమేష్ రెడ్డి, దుర్గా మంజుళ, రహమత్ బి, రాధమ్మ , జిల్లా మహిళా సంఘాల అధ్యక్షులు విజయలక్ష్మి, డీ ఎంసీ గంగులయ్యలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, సృష్టికి మూలం అని పేర్కొన్నారు. మహిళలు మరింత అభివృద్ధి చెంది మహెూన్నతంగా రాణించాలని ఆకాక్షించారు. ముఖ్యంగా పొదుపు సంఘాల ద్వారా ఋణాలను తీసుకుని, వాటిని సక్రమంగా బ్యాంకులకు చెల్లిస్తూ, ఆర్థికాభివృద్ధి సాధించాలన్నారు. అనంతరం మహిళా పారిశుద్ధ్య కార్మికులకు చైర్మెన్ తదితరులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మెప్మా సిఓలు వరలక్ష్మి, తౌసీఫ్, పరంజ్యోతి, గంగరత్నమ్మ, పట్టణ సమైక్య ప్రతినిధులు విజయలక్ష్మి, సరస్వతమ్మ, ఆర్.పి. నాగలక్ష్మి, స్వప్న, సుమతి, సుజాత, లక్ష్మి, రాధా, వేణి, బంతి లత, నర్మద, నాయకులు రవి, చంద్రాయుడు, దస్తగిరి, అరుణమ్మ, కార్యదర్శులు శిల్ప, వరలక్ష్మి, అంబిక, మంజు, వినయ్ తో పాటు పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

# నిబంధనలు పాటించని విద్యాసంస్థలపై చర్యలు చేపట్టాలి

**-ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి చంద్రశేఖర్**

ప్రజాభూమి, హిందూపురం టౌన్



నూతన విద్యా సంవత్సరంలో అడ్మిషన్ల కోసం తాపత్రయ పడుతున్న ప్రైవేటు విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలు పాటించకపోతే తగిన చర్యలు తీసుకోవాలని భారత విద్యార్థి సమాఖ్య హిందూపురం పట్టణ కార్యదర్శి చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతం పదవ తరగతి పరీక్షలు జరుగుతున్నప్పటికీ కొన్ని విద్యాసంస్థలు ముందస్తుగానే అడ్మిషన్లు నిర్వహిస్తుండడం జరుగుతోందని, ఇది మంచి పద్ధతి కాదన్నారు. ఈ విషయంపై సంబంధిత అధికారులు ఆరా తీయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థలు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. తమ పిల్లలు భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు ఆలోచించి నిబంధనల మేరకు నిర్వహించే ప్రైవేట్ పాఠశాలలు, ప్రైవేట్ కళాశాలలో చేర్పించి వారి అభివృద్ధికి దోహదపడాలని కోరారు, సంబంధిత అధికారులు ప్రైవేట్ విద్యాసంస్థలపై గట్టి నిఘా వేయాలని డిమాండ్ చేశారు, నిబంధనల మేరకు ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజులు నిర్ణయించాలి, నిర్దేశించిన సమయంలో విద్యార్థుల అడ్మిషన్లు చేపట్టాలని కోరారు. అదే విధంగా ప్రభుత్వ నిబంధనకు విరుద్ధంగా నిర్వహిస్తున్న ప్రైవేటు విద్యాసంస్థలపై తగు చర్యలు తీసుకోవాలని చంద్రశేఖర్ కోరారు.

# ఆక్రమణలు తొలగించుకుంటే మురుగు కాలువ సమస్యకు పరిష్కారం

**-మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్**

ప్రజాభూమి, హిందూపురం టౌన్



పట్టణ వ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో ప్రజలు మురుగు కాలువలను ఆక్రమించుకుని నిర్మాణాలను చేపట్టారని, వాటిని వారందరూ స్వచ్ఛందంగా తొలగించుకుంటే మురుగు కాలువల సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ పేర్కొన్నారు. గురువారం చైర్మెన్ రమేష్ కుమార్ ముక్కడిపేట ప్రాంతంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆ ప్రాంత ప్రజలు మురుగు కాలువలు సరిగా శుభ్రం చేయడం లేదని ఫిర్యాదు చేశారు. దీంతో చైర్మెన్ మురుగు కాలువలపై నిర్మాణాలు చేసుకోవడం, అందులో చెత్త చెదారం పడేయడం వల్ల పారిశుద్ధ్య సిబ్బంది వాటిని తొలగించ లేక పోతున్నారని, ప్రజలందరూ పురపాలక సంఘానికి సహకరించి, ఆక్రమ నిర్మాణాలను తొలగిం చుకుంటే పట్టణాన్ని సర్వసుందరంగా తీర్చిదిద్దా డానికి సాధ్యం అవుతుంద న్నారు. దీనికి అందరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ తో పాటు మున్సిపల్ హెల్త్ అధికారి శోభన్ రెడ్డి, శానిటరీ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# దామలచెరువుపంచాయతీలోమహిళలతో ముఖాముఖి కార్యక్రమం:పులివర్తి సుధారెడ్డి ..!

**-దామల చెరువు పంచాయతీలో సుమారు 3 కోట్ల 50 లక్షల 85 వేల రూపాయితో అభివృద్ధి పనులు చేసిన ఎమ్మెల్యే పులివర్తి నాని..**

ప్రజా భూమి, చంద్రగిరి:



చంద్రగిరి నియోజక వర్గం, పాకాల మండలం, దామలచెరువు పంచాయతీలో సాదిమహల్, భారతంమిట్ట, బాలిరెడ్డిగారిపల్లిలో ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి మహిళలతో ముఖాముఖి కార్యక్రమం చేపట్టారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ... పంచాయతీలలో ఉన్న ఇతర సమస్యలను తెలుసుకుంటూ... మహిళల పొదుపు సంఘాలతో వారు ఏ విధంగా ఆర్థికంగా ఎదగవచ్చునో తెలియజేస్తూ పాకాల మండలం, దామలచెరువు పంచాయతీలోని దామలచెరువు సాదిమహల్, భారతంమిట్ట, బాలిరెడ్డిగారిపల్లిలో మహిళలతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ముఖాముఖి కార్యక్రమానికి వచ్చిన పులివర్తి సుధా రెడ్డికి వెళ్లిన ప్రతి పంచాయతీలోనూ కూటమి నాయకులు, మహిళలు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమానికి వచ్చిన మహిళలను పులివర్తి సుధా రెడ్డి పేరుపేరునా ఆప్యాయంగా పలకరించారు. అనంతరం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చడమే కాక పంచాయతీలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్న మహిళా నేత పులివర్తి సుధా రెడ్డి. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ముందు చూపుతో మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలని ఉద్దేశంతో ముందుకు వెళ్తున్న కుటమి ప్రభుత్వం అని తెలిపిన మహిళా నేత పులివర్తి సుధా రెడ్డి. చంద్రగిరి నియోజకవర్గంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో మహిళలకు స్వయం ఉపాధి కింద ఉచిత టైలరింగ్ , స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో ఉద్యోగాలు, మరెన్నో గొప్ప అవకాశాలు కల్పిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం.ఉమ్మడి చిత్తూరు జిల్లాలో మామిడి రైతులు ఎక్కువ గా ఉన్నపాకాల మండలం దామలచెరువు పంచాయతీలో మామిడి మండీలుఎక్కువ.అసెంబ్లీలో మామిడి రైతులకు సంబంధించి టన్నుకు గిట్టుబాట ధరతో పాటు రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఏర్పాటు చేయాలని వ్యవసాయ శాఖ మంత్రిని కోరిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని.దామల చెరువు పంచాయతీలో సుమారు 3 కోటి 50 లక్షల 85 వేల రూపాయితో అభివృద్ధి పనులు చేసిన ఎమ్మెల్యే పులివర్తి నాని స్వయం ఉపాధి అవకాశాలు కల్పించిన రాష్ట్ర ప్రభుత్వంలో భాగంగా "నెట్ వర్క్ ఆన్ లైన్ డిజిటల్ కామర్స్" ద్వారా తిను బండారాలును ఆన్ లైన్ ద్వారా విక్రయాలు చేస్తున్న దాముల చెరువు పంచాయతీకి చెందిన భువనేశ్వరిని అభినందించిన పులివర్తి సుధా రెడ్డి.అనంతరం పంచాయతీలలోని సమస్యలు డ్రైనేజ్, వాటర్ ట్యాంక్, ఇంటి పట్టాలు, సీసీ రోడ్ ఇతర సమస్యలను మహిళా నేత పులివర్తి సుధా రెడ్డి దృష్టికి తీసుకొచ్చిన మహిళలు.అంతేకాకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలు పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలాగా చర్యలు తీసుకుంటామని ప్రజలకు హామీ ఇచ్చారు.త్వరగతన పరిష్కారమయ్యే పనులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తామని మహిళలకు హామీ ఇచ్చిన పులివర్తి సుధా రెడ్డి.ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# కొండ వాగులపై కల్వర్టు, వంతెనలను నిర్మించాలి

ప్రజాభూమి,బుట్టాయగూడెం,



ఏజెన్సీ ప్రాంతంలో అన్ని కొండవాగులపై కల్వర్టులు , వంతెనలను త్వరితగతిన నిర్మించాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు మొడియం నాగమణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజా చైతన్య యాత్ర నాల్గవ రోజు గురువారం మండలంలోని కోర్సవారిగూడెం, అంతర్వేదిగూడెం, రెడ్డిగణపవరం, కోటనాగవరం, బుట్టాయగూడెం, లక్ష్మదుగూడెం, జైనవారిగూడెం గ్రామ పంచాయతీలలో కొనసాగింది. ఈయాత్రలను ఉద్దేశించి నాగమణి మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చే 77 ఏళ్ళు కావస్తున్నప్పటికీ ఏజెన్సీ గ్రామాలలో కొండ వాగులపై కల్వర్టులు, వంతెనల నిర్మాణం చేయడంలో ప్రభుత్వాలు విఫలం అయ్యాయని విమర్శించారు. వర్షాకాలంలో ఉధృతంగా ప్రవహించే వాగులు,కొండవాగులపై కల్వర్టు, వంతెనలు లేక ప్రజానీకానికి అనేక ఇబ్బందులు కలుగుతున్నాయి అన్నారు. వర్షాకాలంలో ప్రయాణంలో భాగంగా ఉధృతంగా ప్రవహిస్తూ, పొంగే వాగులను దాటుతూ ప్రజలు కొట్టుకుపోయి, ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. తక్షణమే అన్ని వాగులు కొండ కాలువలపై కల్వర్టులు నిర్మాణం చేపట్టాలని ఆమె ప్రభుత్వంను డిమాండ్ చేశారు. అనంతరం సిపిఎం పార్టీ బుట్టాయిగూడెం మండల కార్యదర్శి తెల్లం రామకృష్ణ, పోలవరం మండల కార్యదర్శి కారం భాస్కర్ లు మాట్లాడుతూ ఐటిడిఎ పరిధిలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలకు నాణ్యమైన సరుకులు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.అన్ని ఆశ్రమ పాఠశాలలో కాంట్రాక్టర్ ద్వారా సరుకులు సరఫరా అవుతున్నాయని టెండర్ లో చూపిన సరుకుల నాణ్యత,ధరలకు పొంతన లేకుండా ఇష్టా రాజ్యాంగా సరుకులు వస్తున్నాయన్నారు.తక్షణమే నాణ్యమైన సరుకులు సరఫరా చేసి, విద్యార్థుల ఆరోగ్యాన్ని కాపాడాలని సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు జి ఓ నెం 03 కు చట్టబద్దతకల్పిస్తూ ఏజెన్సీ ప్రాంతానికి ప్రత్యేక డి ఎస్ సి నిర్వహించాలని అన్నారు. ఆశ్రమ పాఠశాలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, ఐటిడిఎకు గిరిజన ఉప సంచాలకులు (డిప్యూటీ డైరెక్టర్ )ను నియమించాలని డిమాండ్ చేశారు.ఈ యాత్రలో సిపిఎం నాయకులు పోలోజు నాగేశ్వరావు,చంద్రు బుల్లెమ్మ, కె భీమరాజు, ఎస్ సాయి కృష్ణ,టి శాంతి, కూరం సత్యనారాయణ, పి అక్కమ్మ, కె లక్ష్మి,శివ, లక్ష్మి, రాము,గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

# 8.60 లక్షల పలికిన గోదావరి పడవ రేవు పాట



ప్రజాభూమి, వేలేరుపాడు

రుద్రంకోట, కూనవరం మధ్యకూ గోదావరి పడవ తిప్పేందుకు రేవు పాట వేలం కూనవరం గ్రామ పంచాయతీలో గురువారం నిర్వ హించగా, కూనవరం, వెలేరుపాడు, విఆర్ పురం మండలాల నుంచి తొమ్మిది మంది పాల్గొనగా, హెచ్చు పాట ను వేలేరుపాడు కు చెందిన బీరబోయిన కోటేశ్వరరావు 78.60 లక్షలకు పాట పాడి దక్కించుకున్నాడు. రెండోవ పాటను సొంది ముత్తయ్య 78.50 లక్షలకు వరకు చేరుకుంది. ఈ బహిరంగ వేలం పాటలో కూనవరం, రుద్రంకోట సర్పంచ్ లు హేమంత్ కుమార్, స్వర్ణలత,ఎంపీటీసీ కొమ్మాని అనంత లక్ష్మి,,వైస్ ఎంపీపీ బండారు సాంబశివ రావు,తహసీల్దార్ శ్రీనివాస్ రావు,ఎంపిడిఓ రామాంజనేయ ప్రసాద్, వి ఆర్ పురం ఈఓ అర్డి శ్రీకాంత్ రెడ్డి, కూనవరం, రుద్రంకోట సెక్రెటరీ లు సురేష్, దావీదు తదితరులు పాల్గొన్నారు. ఈ పాటలో పడవ దాటించేందుకు వివిధ రకాల రుసుముల పట్టిని చదివి వినిపించడం జరిగింది.

# నిద్రిస్తున్న వ్యక్తి పైన హత్యయత్నం

## పోలీస్ డాగ్స్ కూడా కనిపెట్టలేని పరిస్థితి? హత్య ఘటన వద్ద పోలీసులు పహారా.

ప్రజా భూమి, జీలుగుమిల్లి



ఇంటి సభ్యులతో ఆవరణలో నిద్రిస్తున్న సమయంలో తెల్లవారుజామున గుర్తుతెలియని దుండగులు అత్యాయత్నానికి పాల్పడినట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం తాటి ఆకులు గూడెం గ్రామంలో గంధం బోసు ఇంటిలో పెళ్ళాము పిల్లలతో నిద్రిస్తున్న సమయంలో జరిగిందని చెప్పారు. తెల్లారే సమయానికి కుటుంబ సభ్యులు చూస్తే తలపై నరికినట్లు తీవ్రగాయంతో ఉన్నారని, అపస్మార్క స్థితిలో పడి ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు అని చెప్పారు. బోస్ ను హుటాహుటిన అశ్వారావుపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ నుండి మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించినట్లు చెప్పారు. అతడి పరిస్థితి విషమంగా ఉందని తెలిసిందని చెప్పారు. సంఘటన స్థలానికి పోలవరం సీఐ ఎం వెంకటేశ్వరరావు, బాల సురేష్ బాబు, జీలుగుమిల్లి ఎస్సై నవీన్ కుమార్ , చంద్రశేఖర్లు పరిశీలన చేశారు. దీనిపైన కేసు నమోదు చేసినట్లు చెప్పారు. సంఘటన జరిగిన మరుసటి ఉదయమే ఏలూరు నుంచి పోలీస్ కుక్కలు తీసుకొని వచ్చి పరిసరాలలో పరిశీలన చేశారు. కుక్కలు అటు తిరిగి ఇంటిలోనే మఖం వేశాయి. తెల్లారే టప్పుటికే మంచం మీద ఉన్న రక్తాన్ని, మంచం కింద ఉన్న రక్తాన్ని, బట్టలను ఉతుకు ఆరేశారు. ఈ సంఘటనపై పలు అనుమానాలు రేకెత్తుతున్నాయి. సంఘటన స్థలంలో పోలీసులు బందోబస్తు పెట్టారు.

# ఈవీఎం, వీవీప్యాట్ గోదాముకు పటిష్ట భద్రత..

## - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:



ఈవీఎం, వీవీప్యాట్ గోదాముకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని.. పోలీసు సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు.సాధారణ తనిఖీల్లో భాగంగా గొల్లపూడిలోని ఈవీఎం, వీవీప్యాట్ గోదామును గురువారం జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. సీసీ కెమెరాల పనితీరు, అగ్నిమాపక దళ పరికరాలు తదితరాలను పరిశీలించారు. అనంతరం పర్యవేక్షణ రిజిస్టర్‌లో సంతకం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) మార్గదర్శకాలకు అనుగుణంగా ఈవీఎం, వీవీప్యాట్ గోదామును ఎప్పటికప్పుడు క్షుణ్ణంగా తనిఖీ చేసి సమగ్ర నివేదికను అందించడం జరుగుతోందన్నారు. గోదాము వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ సీసీ కెమెరాల పర్యవేక్షణతో గట్టి నిఘా ఉంచాలన్నారు. తనిఖీ ప్రక్రియలో డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, వై రామయ్య( టీడీపీ), ఎం.వినోద్ కుమార్ (బీఎస్పీ), తరుణ్ కాకాని (బీజేపీ), వై.యేసుదాసు (ఐఎన్‌సీ), కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ చంద్రమౌళి తదితరులు ఉన్నారు.

# పదవ తరగతి పరీక్షలు ప్రతి విద్యార్థి జీవితానికి ఒక మైలురాయి.

## పదవ తరగతి విద్యార్థులందరికీ ఆల్ ది బెస్ట్. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

ప్రజాభూమి, అశ్వరావుపేట

శుక్రవారం 21వ తేదీ ప్రారంభమయ్యే 10వ తరగతి పరీక్షలు రాయబోతున్న ప్రతి విద్యార్థికి నా హృదయపూర్వక శుభాకాంక్షలు అని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంతో ప్రాధాన్యతను గల పదవ తరగతి పరీక్షలు రేపటి నుండి ప్రారంభమై ఏప్రిల్ 4 వరకు ఉదయం 9 గంటల 30 నిమిషాల నుండి మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాల వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని కలెక్టర్ తెలిపారు. పది పరీక్షలు ప్రతి విద్యార్థి జీవితానికి మైలురాయి అని, ఈ మైలురాయిని అధిగమించడానికి మీరు ఎంత దృఢంగా నిలబడతారో తదుపరి మీ ఉజ్వల భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులు ఈ పరీక్షల సమయంలో ధైర్యంతో, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయడం ద్వారా విజయం సాధించగలరని ఆయన తెలిపారు. పరీక్షల్లో విజయానికి ప్రణాళిక బద్ధంగా చదివి, సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. పరీక్షలు అంటే భయపడకుండా అన్ని ప్రశ్నలకు మంచిగా స్పష్టంగా సమాధానాలు రాయాలని సూచించారు. మానసిక ఒత్తిడిని అధిగమించి, ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన తెలిపారు.




జిల్లాలో 73 పరీక్ష కేం ద్రాలు ఏర్పాటు చేయగా 12,282 మంది పరీక్షలకు హాజరుకానున్నారు. పరీక్షల నిర్వహణకు 73 మం ది చీఫ్ సూపరింటెండెంట్లు, ఐదుగురు ఫ్లయింగ్ స్క్వాడ్లు, ఏడుగురు రూట్ అధికారులు. 73 మంది డిపార్టుమెంటల్ అధికారులు, 26 మంది సెంటర్ కస్టోడియన్లు, 73 మంది సిట్టింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేశారు. ప్రశ్నపత్రాల రవాణా, పరీక్ష అనంతరం సమాధానపత్రాల బండిళ్లను పోస్టా ఫీసులకు చేరవేసేందుకు పోలీసు బందోబస్తు, పరీక్ష కేంద్రాల వద్ద సిసి కెమెరాలు, పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, మాల్ ప్రాక్టీస్ ను నిరోధించేందుకు సమీపంలోని జిరాక్స్ కేంద్రాలు మూసి వేసే విధంగా తగిన చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థులందరూ పరీక్షా కేంద్రాల వద్దకు సకాలంలో చేరుకునేలా అవసరమైన మార్గాల్లో బస్ సర్వీస్ లు నడిపేలా ఆర్టీసీ అధికారులు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో విద్యార్థులు పరీక్షలు రాయడానికి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేసినట్లు కలెక్టర్ తెలిపారు.విద్యార్థులందరూ 10వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా రాయాలని తద్వారా నూరు శాతం ఫలితాలు సాధించి రాష్ట్రంలో ఉత్తీర్ణత శాతంలో జిల్లాను అగ్రస్థానంలో నిలపాలని కలెక్టర్ పాటిల్ ఆకాంక్షించారు.

# సంపూర్ణంగా, పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియకు సహకరించాలి

- ప్రతి నెలా జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి.

ప్రజాభూమి బ్యూరో, అనంతపురము

ప్రజల్లో నమ్మకాన్ని కలిగించే రీతిలో ఎన్నికల ప్రక్రియనుసంపూర్ణంగా, పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి. పేర్కొన్నారు. గురువారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో గుర్తింపు పొందిన జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీలతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గతంలో జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీలతో ఎన్నికల సమయంలో సమావేశాలు నిర్వహించడం జరిగేదని, అన్ని రాష్ట్రాల చీఫ్ ఎలక్షన్స్ అధికారులతో ఢిల్లీలో కేంద్ర ఎన్నికల సమావేశం నిర్వహించిందని, ఈ సమావేశానికి ప్రతి రాష్ట్రం నుండి కలెక్టర్ ను, రిటర్నింగ్ అధికారులు హాజరయ్యారని తెలిపారు. ఈ సమావేశంలో ఎన్నికలను మరింత పారదర్శకంగా.. ఏ విధంగా చేయాలనే విషయంపై మరింత లోతుగా చర్చించడం జరిగిందని, అందులో భాగంగా భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటర్ జాబితాల సవరణ కార్యక్రమం సంబంధించి, వివిధ ఎన్నికల అంశానికి సంబంధించిన జిల్లాలో గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో చర్చించి సలహాలు సూచనలు తెలియజేయడానికి ప్రతి నెల మొదటి వారంలో సమావేశం ఏర్పాటు చేయాలని, ఈ సమావేశంలో చర్చించిన అంశాలపై నివేదికలను 20 తేదీ లోపల చీఫ్ ఎలక్షన్ అధికారులకు నివేదికలను పంపే విధంగా చూడాలని ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసిందని, అందుకు అనుగుణంగా ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసామన్నారు. ఈ సమావేశం ముఖ్యఉద్దేశం ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలనేదేనని తెలియజేశారు. ఈ సమావేశంలో ఎన్నికల సంబంధించిన అంశాలను గాని, సమస్యలను గానీ, సలహాలను తెలియజేసినచో



వాటిని నమోదు చేసుకొని నివేదికలను రాష్ట్ర ఎన్నికల సంఘమునకు పంపుతామన్నారు. ఎన్నికలకు సంబంధించి కొత్త ఓటును నమోదు చేసుకోవడానికి ఫారమ్ 6 , ఓటర్ లిస్ట్ నుంచి తొలగించుటకు ఫారమ్ 7, ఓటరు జాబితాలో మార్పులు చేర్పులు కోసం పేరు, వయస్సు, పుట్టిన తేదీ, చిరునామా మార్పు తదితర అంశాలను ఫారమ్8 ద్వారా చేసే ప్రక్రియను జరుగుతున్నాయని తెలిపారు.

అలాగే, 2 కిలోమీటర్ల కంటే ఎక్కువ దూరం నడిచి పోలింగ్ స్టేషన్ కు రాకూడదనే ఉద్దేశంతో 800 కంటే ఎక్కువగా 1200 ఎక్కువ ఓటర్లు ఉంటే ఇంకొక పోలీస్ స్టేషన్ ను ఏర్పాటు చేస్తామని అన్నారు. 2025లో ఉరవకొండ -1, తాడిపత్రి-2, అనంతపురం అర్బన్-8, రాప్తాడు-2, ఇలా కొత్తగా 13 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయుటకు ప్రతిపాదించామన్నారు. ఇందులో అనంతపురం అర్బన్ లో ఒక పోలింగ్ స్టేషన్ ను మార్చామని, తాడిపత్రి -2, అనంతపురం అర్బన్ -1, 3 పోలింగ్ స్టేషన్లను పేరు మార్చడం జరిగిందన్నారు. మొత్తం జిల్లా వ్యాప్తంగా పోలింగ్ స్టేషన్ల సంఖ్య 2,226 గా ఉన్నవని తెలిపారు. ప్రతి నెల జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీల ప్రతినిధులు ఈ సమావేశానికి వచ్చిన వారందరికీ ఎన్నికల ప్రక్రియకు సంబంధించినటువంటి నివేదికలను ఇవ్వడం జరుగుతుందని, దానిలో అసెంబ్లీ, పార్లమెంటరీ నియోజకవర్గాల ఓటర్ల జాబితా, నాలుగు క్వాలిఫైయింగ్ తేదీలకు సంబంధించి ఎలక్టోరల్ రోల్ల తయారీ, ఎన్నికల చట్టాలు, నియమాలలో సవరణలు, ఎన్నికల సేవల ఫారమ్‌లలో సవరణలు - 2022లో చేసిన సవరణలు, ఓటర్ల నమోదు నియమాలు 1960 కింద సూచించబడిన ఫారమ్‌లు, బల్క్ అప్లికేషన్ సూచనల సమర్పణ, డెమోగ్రాఫికల్ సిమిలర్ ఎంట్రీలు (డీఎస్ ఈలు), బూత్ లెవల్ ఏజెంట్ల (బి ఎల్ ఎ) నియామకం, పోలింగ్ స్టేషన్ వివరాల హేతుబద్ధీకరణ తదితర వివరాలతో కూడిన నివేదికలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ విషయాలను మీరు అవగాహన కల్పించుకొని, సంపూర్ణంగా, పారదర్శకంగా ప్రజలలో ఒక నమ్మకాన్ని కలిగించే విధంగా ఎన్నికల ప్రక్రియను సజావుగా జరిగే విధంగా ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. అలాగే, ఈఆర్ఓ వారి ఆధ్వర్యంలో ఎన్నికలకు సంబంధించిన సమావేశాలు నిర్వహించే సమయంలో సంబంధిత అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియలో సవరణలు, మార్పులు, చేర్పులు చేయుటకు ఎలక్షన్ కమిషన్ కు మాత్రమే ఉంటుందని, వివిధ రాష్ట్రాలలో వివిధ సమయాలలో ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని, దానికి అనుగుణంగా కేంద్ర ఎన్నికల అధికారి అప్పుడప్పుడు సమావేశమై వారు తీసుకున్న నిర్ణయాలను రాష్ట్రాలకు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీల ప్రతినిధులకు మీ పరిధిలో మీ నియోజకవర్గాలలో, మీప్రాంతాలలో మీకు ఉన్నటువంటి సమస్యలను, అంశాలను, సలహాలను ఈ సమావేశంలో చర్చించి రాష్ట్ర కేంద్ర ఎన్నికల దృష్టికి తీసుకొని వెళ్లి వాటి పరిష్కారానికి మంచి అవకాశమని తెలియజేశారు.ఈసమావేశంలో ఎన్నికల విభాగపు తహసిల్దార్ యుగేశ్వరి దేవి, డిటి కనకరాజు, రాష్ట్ర రాజకీయ పార్టీల ప్రతినిధులు టిడిపి పార్టీ తరఫున కే. నారాయణస్వామి, జనసేన పార్టీ కిరణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ ఇమామ్ వలి, వైఎస్ఆర్సిపి పార్టీ సి.సోమశేఖర్ రెడ్డి, సిపిఎం పార్టీ ఎం.బాల రంగయ్య, సిపిఐ రామాంజనేయులు, బిఎస్పి పార్టీ అంజయ్య, ఆమ్ ఆద్మీ పార్టీ మసూద్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ వాత్సల్యతో శిశు క్షేమం, సంక్షేమం- గ్రామ, వార్డుస్థాయి కమిటీలు క్రియాశీలం కావాలి

- 15రోజులకోసారి సమావేశాలు నిర్వహించాలి
- కమిటీలకు డివిజన్ స్థాయిలో వర్క్‌షాప్‌ల నిర్వహణ
- జిల్లాస్థాయి కమిటీ సమావేశంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:

నిస్సహాయ స్థితిలో ఉన్న, అవసరాలుగల చిన్నారుల క్షేమం, సంక్షేమం లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేస్తున్న మిషన్ వాత్సల్యను లక్ష్యాలకు అనుగుణంగా ముందుకు తీసుకెళ్లేందుకు ఏర్పాటైన గ్రామ, వార్డుస్థాయి కమిటీలు క్రియాశీలం కావాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.

గురువారం కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన కలెక్టరేట్‌లో మిషన్ వాత్సల్య-శిశు సంక్షేమ, రక్షణ జిల్లాస్థాయి కమిటీ సమావేశం జరిగింది. మిషన్ వాత్సల్య లక్ష్యాలు, జిల్లాలో వాటి సాధనలో పురోగతిపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శిశు సంరక్షణ చట్టాలు, కుటుంబ ఆధారిత సంరక్షణకు ప్రోత్సాహం, సంస్థాగత మద్దతు, ఆర్థిక సహకారం, శిశు సంరక్షణ పథకాలు తదితరాల అనుసంధానంతో మిషన్ వాత్సల్య అమలుకు చర్యలు తీసుకుంటున్నామని.. ఈ క్రమంలో సర్పంచ్/కౌన్సిలర్/కార్పొరేటర్ ఛైర్మన్‌గా గ్రామ, వార్డుస్థాయి కమిటీలు ఏర్పాటయ్యాయని.. ఇవి 15 రోజులకోసారి తప్పనిసరిగా సమావేశం కావాలని సూచించారు. డివిజన్ స్థాయిలో కమిటీలకు వర్క్‌షాప్‌లు నిర్వహించాలని.. బాలల హక్కుల పరిరక్షణ, బాల్య వివాహాల నిర్మూలన, విద్యా సాధికారత, గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక (జీపీడీపీ)లో శిశు మద్దతు కార్యకలాపాలు, ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు, ప్రస్తుతం అమల్లో ఉన్న చట్టాలు తదితరాలపై కమిటీ సభ్యులకు అవగాహన కల్పించాలన్నారు. శిశు సంరక్షణ సంస్థల్లోని చిన్నారులకు సరైన విద్య అందడం కూడా ముఖ్యమని.. ఈ విషయంలో జిల్లా శిశు సంరక్షణ




యూనిట్ల అధికారులు.. విద్యాశాఖ, సర్వశిక్షా అభియాన్ విభాగాల అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. బాల్య వివాహం అనేది ఓ సాంఘిక దురాచారమని, అది బాలికలను విద్య, ఆరోగ్యం, అభివృద్ధికి ఆటంకం కలిగించడమే కాకుండా వారి కలలను సాకారం చేసుకునే అవకాశాలను దూరం చేస్తుందని వివరించారు. బాల్య వివాహాల వల్ల భవిష్యత్తులో ఎదురయ్యే అనారోగ్య సమస్యలతో పాటు ఇతర దుష్పరిణామాలపై ప్రజల్లో పెద్దఎత్తున అవగాహన కల్పించాలన్నారు. బాలికల విద్య, ఆర్థిక సాధికారతపై ప్రత్యేకంగా దృష్టిసారించాలని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు.

సమావేశంలో జిల్లా న్యాయసేవల సంస్థ (డీఎల్ఎస్ఏ) కార్యదర్శి కేవీ రామకృష్ణయ్య, డీసీపీ కేజీవీ సరిత, జెడ్పీ సీఈవో వై.కన్నమనాయుడు, ఐసీడీఎస్ పీడీ డి.శ్రీలక్ష్మి, జిల్లా శిశు సంరక్షణ అధికారి ఎం.రాజేశ్వరరావు, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి జి.మహేశ్వరరావు, ఏసీపీ కె.లతాకుమారి, సాంఘిక సంక్షేమ అధికారి కేఎస్ శిరోమణి, లేబర్ కమిషనర్ సీహెచ్ ఆశారాణి, డిప్యూటీ డీఎంహెచ్‌వో డా. పద్మావతి, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎస్.శ్రీనివాసరావు, జిల్లా ప్రొహిబిషన్ ఆఫీసర్ టి.జ్యోతి, డీసీపీయూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలు ఉండాల్సింది పనిలో కాదు బడి లో : ఎం.ఈ.ఓ

ప్రజాభూమి ప్రతినిధి, సామర్లకోట

బడి ఈడు పిల్లలు అందరూ బడిలోనే ఉండేలా ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పేరెంట్స్ ను చైతన్య పరచాలని సామర్లకోట మండల విద్యా శాఖాధికారి 2 పి.పుల్లయ్య పేర్కొన్నారు.గురువారం ఉదయం స్థానిక బచ్చు ఫౌండేషన్ మున్సిపల్ హైస్కూల్ లో ప్రధానోపాధ్యాయులు తోటకూర సాయి రామకృష్ణ ఆధ్వర్యం లో డ్రాపౌట్స్ ను కౌన్సిలింగ్ ఇచ్చి తిరిగి స్కూల్ లో చేర్చే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా బడి మాని వేసిన ఇద్దరు అబ్బాయిలు ను తిరిగి బడిలో చేర్పించారు హెచ్ ఎం సాయి రామకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి అనేక పథకాలు ప్రవేశ పెట్టిందని ,నూతన మెనూ తో డొక్కా సీతమ్మ మధ్యాహ్న పథకం అమలు చేస్తుందని ,ప్రతి రోజూ స్కూల్ కు హాజరు కావడం ద్వారా వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.బడి ఈడు పిల్లలు బా ల కార్మికులు గా పని చేయడం నేరమని ,ప్రభుత్వ బడుల్లో ఉన్న నాణ్యమైన ఉచిత విద్య ను పిల్లలకు అంద చేయాల్సిన బాధ్యత ను పేరెంట్స్ తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కే శ్రీనివాస్,జి బేబీ రాణి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి మరో వ్యక్తి గాయాలు

ప్రజాభూమి కోటనందూరు



కోటనందూరు మండలం అల్లిపూడి గ్రామానికి చెందిన కాళ్ల వెంకటేశ్వర్లు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు గోల్కొండ పేట నుండి కోటనందూరు వెళ్తుండగా ఈ ఘటన జరిగింది గునుపూడి నుండి అగ్రహారం వెళ్లే దాన్యం లోడ్ ట్రాక్టర్ కిందపడి అక్కడికక్కడే మృతి చెందాడు రెండు వాహనాలు కోటనందూరు వైపు వెళుండగా ఈ ఘటన జరిగింది వెంకటేశ్వర్లు మరియు ఒక మహిళ టీవీఎస్ బండిమీద కోటనందూరు వెళ్తున్నారు వెళుతుండగా కోటనందూరు సమీపంలో ఈ ఘటన జరిగింది ఈ ఘటనలో వెంకటేశ్వర్లు అక్కడికక్కడే మృతి చెందాడు వెనకమాలున్న మహిళ కి గాయాలు జరిగాయి ఘటనా స్థలానికి కోటనందూరు పోలీసు వారు వచ్చి ఎంక్వైరీ చేస్తున్నారు

## మహాసేన రాజేష్ కు పలువురు పరామర్శ
## తండ్రి మృతి కి సంతాప సభ




ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు

ప్రత్తిపాడు మండలం ఉత్తకంచి గ్రామనికి చెందిన అంతర్జాతీయ మహాసేన వ్యవస్థాపక అధ్యక్షుడు,టిడిపి అధికార ప్రతినిధి మహాసేన రాజేష్ ను పలువురు కూటమి నాయకులు,మహాసేన రాజేష్ అభిమానులు పలువురు పరామర్శించారు.మహాసేన రాజేష్ తండ్రి సరిపెళ్ల సాధుసుందర్ సింగ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.గురువారం ఉత్తరకంచిలో సంతాప సభ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా రాజేష్ మహాసేన మాట్లాడుతూ నా తండ్రి మృతితో దుక్క సాగరంలో ఉన్న నన్ను నాకు ఎంతో ఓదార్పునిచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకు, మంత్రి లోకేష్ కు,మంత్రులకు కూటమి నాయకులకు,వివిధ ప్రముఖలకు మహాసేన కుటుంబానికి అయన ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమానికి పెనుమూరులూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్,మాజీ మంత్రి పీతల సుజాత,టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యం,టిడిపి ఎస్సీ సెల్ నాయకుడు కొల్లాబత్తుల అప్పారావు,బూరిగ ఆశీర్వాదం, మహాసేన సభ్యులు,అధిక సంఖ్యలో మహాసేన రాజేష్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి పర్వ పర్యావరణ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ..

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం




వేసవి దాహార్తిని తీర్చేందుకు ప్రతి గురువారం మజ్జిగ పంపిణీ చేస్తున్నట్లు ప్రముఖ వైద్యులు సకిరెడ్డి విజయబాబు అన్నారు. గురువారం ఏలేశ్వరం ప్రధాని రహదారిలో ప్రకృతి పర్యావరణ పరిరక్షణ సమితి సభ్యుల ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయబాబు మాట్లాడుతూ ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో సామాజిక సేవలో భాగంగా మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరు బాలాజీ రావు, గోళ్ళ నాగేశ్వరరావు, రైతు సహా దేవుడు, కోరాడ నారాయణరావు సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జగ్గంపేట విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం

ప్రజా భూమి జగ్గంపేట



స్మార్ట్ మీటర్లు బిగించి విద్యుత్ వినియోగదారులకు చుక్కలు చూపిస్తున్న కాకినాడ జిల్లా జగ్గంపేట విద్యుత్ శాఖ అధికారులు. కరెంట్ బిల్లు ఫోన్లకు మెసేజ్లు వస్తాయి అని చెప్పి స్మార్ట్ మీటర్లు వేసిన వైనం. కరెంట్ బిల్లు ఫోన్లకు రాకపోవడంతో వినియోగదారులు ఇబ్బందులు. కరెంట్ బిల్లు ఎంత వచ్చిందో తెలియక పోవడంతో బిల్లు చెల్లించకపోవడంతో విద్యుత్ కనెక్షన్ కట్ చేసి ఇబ్బందులు గురిచేస్తున్న జగ్గంపేట విద్యుత్ శాఖ అధికారులు. ఆందోళన వ్యక్తం చేస్తున్న వినియోగదారులు.

## పిఠాపురంనియోజకవర్గంలో మూడు మండలాల అధికారులతో సమావేశంలో పాల్గొన్న పాడ పిడి క్షేత్ర వర్షిని



ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం మూడు మండలాల అధికారులతో ఏరియా డెవలప్మెంట్ అథారిటీ (పాడా) పీడీ చైత్ర వర్షిణి గురువారం పిఠాపురం నియోజకవర్గంలో మూడు మండలాల పరిధిలోఉన్న అగ్రికల్చర్, ఇరిగేషన్,హార్టికల్చర్, ఫిషరీస్,వెటర్నరీ,సెరికల్చర్ డిపార్ట్మెంట్ మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా పీడీ చైత్ర వర్షిణి.. సంబంధిత అధికారులను నియోజకవర్గం లో వారి డిపార్టుమెంట్ పరిధిలో జరుగుతున్న పనుల కోసం కావాల్సిన అవసరాలు అడిగి తెలుసుకున్నారు అలాగే స్కీమ్స్ అన్ని ప్రజలకు చేరే విధంగా చర్యలు చేపట్టాలని , ఏమన్నా సమస్యలు ఉంటే వెంటనే వాటిని (పాడా) దృష్టికి తీసుకురావాలి అని ఆదేశించారు ., అలాగే ఆమె గొల్లప్రోలు మండలం లో సుద్దగెడ్డ కాలువ పై నిర్మిస్తున్న బ్రిడ్జి పనులను పరిశీలించి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు,అనంతరం చేబ్రోలు గ్రామంలో పట్టుగుళ్ళు షెడ్ ని సందర్శించి రైతులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు అలాగే పట్టు పరిశ్రమ మార్కెట్ కి వెళ్లి అధికారులతో మాట్లాడారు అక్కడ పెండింగ్ లో ఉన్న పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు,ఈ పరిశీలనలో పీడీ వెంట ఏపీడీ పి.వశంతమాధవి మరియు సంబంధిత మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## వ్యోమగామి సునీత విలియమ్స్ కు హర్షం వ్యక్తం చేస్తూ ఏలేశ్వరంలో సంబరాలు..

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం




భారత సంతతి వ్యోమగామి సునీత విలియమ్స్ నేటి బాలలు ఆదర్శంగా తీసుకోవాలని చైర్పర్సన్ అలమండ సత్యవతి అన్నారు. గురువారం స్థానిక కోనేటి బాలికల పాఠశాల ఆవరణలో కౌన్సిలర్ అలమండ చలమయ్య ఆధ్వర్యంలో సునీత విలియమ్స్ బృందం అంతరిక్షం నుండి భూమికి సురక్షితంగా తిరిగి రావడం పై పలువురు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్వీట్లు, బికెట్లు అందించి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రముఖ వైద్యులు సఖి రెడ్డి విజయ బాబు మాట్లాడుతూ సునీత విలియమ్స్ అంత రిక్షంపై తన ఆరో సంవత్సరంలోనే ఆపేక్ష పెంచుకున్నారని దీనికి కారణం చంద్రుడు పై మొట్టమొదటిగా కాలు మోపిన నలి ఆర్మ స్ట్రాంగ్ ను ఆదర్శంగా తీసుకొని అంతరిక్ష పరిశోధనల వరకు ఎదిగి నేటి విజయాలను సాధించాం న్నారు. ప్రతి విద్యార్థి చిన్నతనం నుంచే పరిశోధనల పట్ల ఆసక్తి కలిగితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని విద్యార్థులకు సూచించారు. వంటింటికే పరిమితమైన మహిళలు నేడు అంతరిక్ష పరిశోధనల వరకు ఎదిగారని అలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకొని నేటి యువత ముందు కు సాగాలన్నారు. నేడు మనం అనుభవిస్తున్న మొబైల్ ఫోన్, టీవీ, ఇంటర్నెట్ వంటి అత్యధిక టెక్నాలజీ ఇలాంటి వారి పరిశోధనల ద్వారానే సాధ్యమైంది అన్నారు. ప్రపంచానికే విజ్ఞానం అందించిన భారతీయ మేధావులను ఈ సందర్భంగా గుర్తు చేశారు. నేటి యువత పెడత్రోవను పడకుండా వైజ్ఞానిక అంశాలపై దృష్టి సారించాలన్నారు. భరత భూమిపై జన్మించినందుకు ప్రపంచ దేశాలకు మన మేధాశక్తిని తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విద్యాశాఖ అధికారి బూసరి అబ్బాయి, అలమండ దుర్గాప్రసాద్ బూడి సూరిబాబు,బూర్ల సత్తిబాబు, పైల శ్రీధర్, కడెంశెట్టి వాసు, బీసీ నాయకుడు వైభోగం సుబ్బారావు, రౌతు సహదేవుడు, పత్రికా ప్రతినిధులు స్వర్ణపుడి శ్రీనివాసరావు, కడప దుర్గారావు, దాసరి కృష్ణ, మువ్వల శ్రీను, పారేపల్లి గంగా ప్రసాద్, గొల్లపల్లి రాజబాబు, కట్ట వెంకటేశ్వరరావు, గొల్లపల్లి శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయులు ఎస్ గణపతి, ఉపాధ్యాయులుసుమలత,ఎస్ కె రేష్మశాంతి సుభాషిణి, గంగమ్మ, విద్యార్థినులు పాల్గొన్నారు.

## శ్రీ ప్రతిభ విద్యాలయలో ఘనంగా ఇంటర్నేషనల్ కలర్స్ డే వేడుకలు

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు




ప్రత్తిపాడు మండలం ధర్మవరం శ్రీ ప్రతిభ విద్యాలయ ఆవరణలో అంతర్జాతీయ రంగుల దినోత్సవ వేడుకలు ప్రీ ప్రైమరీ చిన్నారులచే ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీ ప్రతిభ విద్యాలయ అధినేత దాసం శేషారావు ఆధ్వర్యంలో మార్చి 21న జరగబోయే రంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎరుపు మరియు తెలుపు రంగుల ప్రాముఖ్యత గురుంచి రంగుల ప్రదర్శన ద్వారా చిన్నారులకు వివరించారు.ఈ సందర్భంగా శ్రీ ప్రతిభ విద్యాలయ అధినేత దాసం శేషారావు మాట్లాడుతూ రంగులు మన జీవితంలో ఆనందం,చిరునవ్వు,వినోదం మరియు అర్థాన్ని పంచుతాయని అన్నారు.ప్రజల జీవితాల్లో అత్యంత ప్రభావవంతమైన విషయాల్లో ఒక్కటైన రంగుల ప్రాముఖ్యత గురించి చిన్నారులకు వివరించడం జరిగిందని తెలిపారు.ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ సుజాత మాట్లాడుతూ ఎరుపు రంగు ఉత్సాహం, జీవితాన్ని సూచిస్తుందని, తెలుపు రంగు దయ,స్నేహం మరియు సాంస్కృతిక ప్రశంసలను ప్రోత్సహించే హృదయపూర్వక సందర్భం అని,వీటి ద్వారా పిల్లలు విలువైన సామాజిక నైపుణ్యం నేర్చుకుంటారని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఏ పి.నాగేశ్వరరావు, ప్రధానో పాధ్యాయులు డి.సత్యనారాయణ, సుధా, ఆశారాణి, వరలక్ష్మి,అనంతలక్ష్మి,దుర్గ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జిల్లాలో ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలుజిల్లా విద్యా శాఖాధికారి పి. రమేష్

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ


పదవ తరగతి హిందీ పరీక్ష కి కాకినాడ జిల్లా లో 8 పరీక్ష కేంద్రాలను జిల్లా పరిశీలకు పరిశీలించారు. 6 పరీక్ష కేంద్రాలని జిల్లా విద్యా శాఖధికారి పరిశీలించారు. 3 పరీక్ష కేంద్రాలను అసిస్టెంట్ కమిషనర్ పసిలించగా 40 పరీక్ష కేంద్రాలను తనిఖీ అధికారులు పసిలించినట్లు జిల్లా విద్యా శాఖ అధికారి రమేష్ ఒక ప్రకటన లో గురువారం తెలిపారు. ఈ 27394 మంది విద్యార్థులు హిందీ పరీక్ష రాయవలసి ఉండగా 208 మంది గైర్హాజరు అయినట్లు విద్యా శాఖధికారి పి రమేష్ వివరించారు. జిల్లా లో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతం గా జరుగుతున్నట్లు ఆయన తెలిపారు.

## రాష్ట్ర ప్రభుత్వం అందించే సబ్సిడీ రుణాలను ఆర్యవైశ్యులు సద్వినియోగం చేసుకోండి

**తెలుగు యూనివర్సిటీకి పొట్టి శ్రీరాములు పేరు కొనసాగించాలి**

**రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు)**

ప్రజా భూమి జగ్గంపేట



ఆర్యవైశ్యులకు ఉపాధి కల్పించేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కూటమి ప్రభుత్వం 2024-2025 సంవత్సరానికి గాను సబ్సిడీతో కూడిన రుణాలను వివిధ వ్యాపారాల ఏర్పాటు చేసుకుని లబ్ది పొందేందుకు ఈనెల 22వ తేదీ లోపు దరఖాస్తులను ఆన్ లైన్ చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) తన కార్యాలయంలో ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి, ఆ పైన డిగ్రీ చదివి నిరుద్యోగులుగా ఉంటున్న 21 సంవత్సరాలు నుండి 60 సంవత్సరాల వయసు లోపు వారికి కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రం, నివాస ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డ్ , రేషన్ కార్డు వంటి పత్రాలతో (apobmms .apcfss in) ద్వారా ఆన్ లైన్ చేసుకోవాలని లక్ష రూపాయల నుండి 5 లక్షల రూపాయల వరకు 40% నుండి 50% వరకు సబ్సిడీ అందజేయడం జరుగుతుందని జనరిక్ మందుల షాప్ కి 8 లక్షల రూపాయల వరకు 50% సబ్సిడీతో కూడిన రుణాలను కూడా కార్పొరేషన్ ద్వారా అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని కొండబాబు ఒక ప్రకటనలో తెలియజేశారు. కావున ఈ యొక్క అవకాశాన్ని ఆర్థికంగా వెనుకబడిన ఆర్యవైశ్యులు సద్విని చేసుకోవాలని ఆయన కోరారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజధాని హైదరాబాదులో తెలుగు యూనివర్సిటీ కి పొట్టి శ్రీరాములు గారి పేరు కొనసాగించాలని తెలుగు ప్రజల ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడిన అమరజీవి పొట్టి శ్రీరాములు కి తెలుగు ప్రజలు ఎక్కడ ఉన్న గౌరవించాలని ఆయన కోరారు.

## పలువురికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన టిడిపి జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్



ప్రజా భూమి జగ్గంపేట

స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం జిల్లా పరిషత్ మాజీ చైర్మన్, కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ పలువురికి సిఎం సహాయనిధి చెక్కులను అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతూ, వైద్యానికి ఆర్థికస్తోమత లేని బాధితులు సాయం కోసం అర్థించగా, స్థానిక ఎమ్మెల్యే, జ్యోతుల నెహ్రూ సిఫార్సులతో తున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి సాయం మంజూరైంది. అందజేశారు. 9 నెలల కూటమి ప్రభుత్వం కాలంలో నియోజకవర్గంలోని అనేక మందికి సీఎం సహాయనిధి ద్వారా చెక్కులు మంజూరులో జ్యోతుల నెహ్రూ కృషి చేశారు అని నవీన్ అన్నారు. ఈ మేరకు జగ్గంపేట నియోజకవర్గం లోని జగ్గంపేట మండలం మల్లి శాల గ్రామానికి చెందిన వనం దుర్గాప్రసాద్ కి 50వేల రూపాయలు, చీర నాగేశ్వరరావు కి 61049, సిరిపురం వీర వేణి కి37551 చెక్కులను బాధితులకు అందించారు. గండేపల్లి మండలం బొర్రంపాలెం గ్రామానికి చెందిన



వంగిన ఉమామహేశ్వరరావు వైద్య ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం సమకూర్చిన 4లక్షల 30000 రూపాయలు ఎల్ వో సి లెటర్ జ్యోతుల నవీన్ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ, ఆరోగ్యం దేశాభివృద్ధికి మూలమని, ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి సాయం ఆశాజ్యోతి కావాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరికీ ఆరోగ్య సేవలు అందుబాటులో ఉండేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో పైడిపాల సూరిబాబు, ముంద్రు ఎర్రబాబు, సర్వసిద్ధి లక్ష్మణరావు, సింగర మ్మ అమ్మవారి దేవస్థానం చైర్మన్ తొట్టిపూడి నాగేశ్వరరావు, కనవ రెడ్డి రామకృష్ణ, గండేపల్లి మాజీ జడ్పిటిసి ఎర్రంశెట్టి వెంకటలక్ష్మి బాబ్జి, పల్లపు సుబ్బారావు, సియాధుల పెద్దకాపు, గుమ్మల్ల అనంతలక్ష్మి, తొగర యేసు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి సెంటర్లు పిల్లలకు ప్లే స్కూల్ వలె ఉండాలి ఎంపీడీవో చంద్రశేఖర్

ప్రజా భూమి జగ్గంపేట



అంగన్వాడి సెంటర్లు ప్లే స్కూల్ మాదిరిగా కార్పొరేటర్ స్కూల్ కు దీటుగా అంగన్వాడీ కార్యకర్తలు తయారు చేయాలని ఎంపీడీవో చంద్రశేఖర్ అన్నారు. పోషన్ బి పడాయి కార్యక్రమాన్ని గండేపల్లి జగ్గంపేట మండలాల అంగన్వాడీ కార్యకర్తలతో స్థానిక ఎంపీడీవో కార్యాలయం మీటింగ్ హాలు నందు జగ్గంపేట ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిని పూర్ణిమ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎంపీడీవో చంద్రశేఖర్ హాజరై ముందుగా జ్యోతి ప్రజ్వలన నిర్వహించి వందేమాతరం గీతం ఆలపించి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో చంద్రశేఖర్ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలు కార్పొరేట్ ప్లే స్కూల్ లకు దీటుగా తీర్చిదిద్దాలని అందుకు అవసరమైన సహకారం అధికారిగా అందిస్తానని అయి తెలిపారు. అలాగే పత్రి అంగనవాడి సెంటర్లలో 3 %శీ% 6 సంవత్సరముల లోపు పిల్లలకు శుభ్రత పరిశుభ్రతపై తెలియజేయవలసిన బాధ్యత ఉందన్నారు. ప్రతి అంగన్వాడీ సెంటర్ల ద్వారా ఆధార్ సీడును తప్పనిసరిగా చేసే విధంగా చూడాలని కార్యకర్తలకు తెలిపారు.అంతేకాకుండా పోషణ వాటిక పేరుతో అంగన్వాడీ కేంద్రాలలో పండిస్తున్న కూరగాయల పెంపకంపై అవగాహన కల్పిస్తూ మొక్కలకు నీరు పోసే అలవాటు పిల్లలకు చేయాలని సూచించారు. అంతేకాకుండా అంగన్వాడీ కేంద్రాన్ని పరిశుభ్రంగా ఉంచి ఇంటి వద్ద కూడా ఇటువంటి సుప్రత ఉండేవిధంగా తల్లిదండ్రులకు పిల్లలు తెలియజేసే విధంగా కార్యకర్తలు తయారు చేయాలని అన్నారు. సిడిపిఓ పూర్ణిమ మాట్లాడుతూ పోషణ భి పడాయి భి శిక్షణా తరగతులు ది 20.03.2025 నుండి 22.03.2025 వరకు జగ్గంపేట ప్రాజెక్టు పరిధిలోని 3 మనడలలోని అంగన్వాడీ టీచర్లు జరుగుతున్నాయి. జగ్గంపేట మండలం ఎంపీడీఓ కార్యాలయంలో , గండేపల్లి మండలం వారికి. వెలుగు ఆఫీస్ జగ్గంపేట నందు, కిర్లంపూడి మండలంలోని 41 అంగన్వాడీ టీచర్లు కు బురుగుపూడి స్కూల్ నందు శిక్షణ ఇస్తున్నాము. పూర్వ బాల్యారంభ విద్య, నవచేతన(0-3 సం. ల పిల్లలకు అంగన్వాడీ టీచర్, తల్లిదండ్రులు, ఆశా కార్యకర్త నెలవారీ తీసుకోవలసిన కార్యక్రమంలు , ఆధార్ శిల. 3-6 సం. లు వయస్సు లోనే పిల్లలకు నేర్చుకోవాలి అనే ఆశక్తి ఉంటుంది.భాషాభివృద్ధి, సామాజిక నైపుణ్యాలను పెంపొందించేలాశిక్షణ లో పాల్గొన్నా అంగన్వాడీ టీచర్లు సమర్థవంతంగా పనిచేసేలా ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమపనీతిరుని మెరుగు పరుచుకుని భవిష్యత్ తరం పిల్లలు మెరుగైన విద్యను అందించేందుకు సహాయపడుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో గండే పల్లి, జగ్గంపేట మండలాల ఐసిడిఎస్ సూపర్వైజర్లు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాభూమి



# సునీతా విలియమ్స్ ఆగమనం పట్ల హర్షాతిరేకం

## -ఎన్.ఎస్.పి.ఆర్. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో సంబరాలు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

తొమ్మిది నెలల సుదీర్ఘ కాలానంతరం వ్యోమగామి సునీత విలియమ్స్ క్షేమంగా భూమి మీదకు చేరిన సందర్భంగా హిందూపురం ఎన్.ఎస్.పి.ఆర్. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థినులు రంగు రంగుల బెలూన్లు ఎగరవేసి ఆనందాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రగతి మాట్లాడుతూ, అంతరిక్ష పరిశోధనల కోసం వెళ్లి ఎనిమిది రోజులలో తిరిగి రావాల్సిన సునీత విలియమ్స్ సాంకేతిక కారణాల వల్ల 286 రోజుల పాటు గగనయానంలో ఉండాల్సి వచ్చిందన్నారు. ఇంతకాలం తర్వాత భూమికి క్షేమంగా చేరడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అరవై ఏళ్ల వయసులో అంతరిక్ష పరిశోధనలు చేసిన వ్యోమగామి సునీత విలియమ్స్ ఈతరం యువతులందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. సునీత విలియమ్స్, బుచ్ విల్మోర్ క్షేమంగా భూమిపై కాలు మోపడం పట్ల అధ్యాపకబృందం, విద్యార్థినులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశులు, అధ్యాపకులు డాక్టర్ శ్రీలక్ష్మి, డాక్టర్ యశోదాదేవి, డాక్టర్ శ్రీధర్, భోజప్ప, సరస్వతి, ప్రకాశరావు, సుబ్బరాయుడు, బాలరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# "అనంత"లో తాజా రాజకీయాలపై సీఎంతో చర్చించిన ఎమ్మెల్యే

## అసెంబ్లీ సమావేశాలు ముగిసిన తర్వాత సీఎంని కలిసిన దగ్గుపాటి




ప్రజాభూమి బ్యూరో, అనంతపురము

అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో నెలకొన్న తాజా రాజకీయ పరిణామాలపై సీఎం చంద్రబాబు నాయుడుతో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ చర్చించారు. గురువారం అసెంబ్లీ సమావేశాలు ముగింపు నేపథ్యంలో సీఎం ఛాంబర్ కు వెళ్లి ఆయన్ని కలిశారు. అర్బన్ నియోజకవర్గంలో నెలకొన్న రాజకీయ పరిస్థితుల గురించి చర్చించారు. మొత్తం పరిస్థితుల గురించి ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరా తీశారు. అన్ని అంశాలను ఎమ్మెల్యే దగ్గుపాటి కూలంకశంగా తెలియజేశారు. మరోవైపు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించారు. ముఖ్యంగా డంపింగ్ యార్డ్ తరలింపు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, మరువ వంక ప్రొటెక్షన్ వాల్ తో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాల పై చర్చ జరిగింది. అన్ని అంశాల మీద ముఖ్యమంత్రి చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. ఈ బడ్జెట్ లోనే నిధులు కేటాయించేలా చూస్తామని హామీ ఇచ్చినట్టు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

# అనంత జిల్లాలో డ్రోన్ల పరిశీలనతో తీసిన చిత్రాలు

## మహిళ ప్రాణాలు రక్షించిన హిందూపురం పోలీసులు-అభినందించిన ఎస్పీ



ప్రజాభూమి, హిందూపురం టౌన్


తన భర్త చనిపోయిన సమయంలో వచ్చిన బీమా సొమ్ము కుటుంబ సభ్యులు తనకు ఇవ్వలేదని బాధతో మనస్థాపం చెందిన ఓ మహిళ రైల్వే ట్రాక్ పై ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించగా హిందూపురం అప్ గ్రేడ్ పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి ప్రాణాల నుండి రక్షించారు. ఇందుకు సంబంధించి హిందూపురం రూరల్ అప్ గ్రేడ్ సీఐ ఆంజనేయులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.

లేపాక్షి కి చెందిన ఓ మహిళ తన భర్త ప్రమాదంలో మరణించినప్పుడు వచ్చిన పరిహారం డబ్బులను వారి కుటుంబ సభ్యులు మొత్తం తీసుకున్నారని, అయితే ఆ డబ్బులు తన జీవనోపాధి ఇవ్వాలని కోరగా వారు ఆ డబ్బులు ఇచ్చేందుకు నిరాకరించారు. దీంతో మనస్థాపం చెందిన ఆ మహిళ ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకుంది. హిందూపురం రైల్వే స్టేషన్ దగ్గరకు వచ్చి మహిళ తన తల్లికి మొబైల్ లో నేను ఆత్మహత్య చేసుకుంటున్నాను, నా గురించి ఎవరూ వెతక వద్దు, నా బిడ్డ జాగ్రత్త అని మెసేజ్ చేసి సెల్ స్విచ్ ఆఫ్ చేసిందివెంటనే తల్లి లేపాక్షి పోలీసులును సంప్రదించగా స్టేషన్ లో విధులలో ఉన్న కానిస్టేబుల్ సాయి వెంటనే హిందూపూర్ రూరల్ ఆప్ గ్రేడ్ సిఐ ఆంజనేయులు కి సమాచారం అందించారు. వెంటనే 15 నిమిషాల్లో సెల్ లాస్ట్ సిగ్నల్ ద్వారా రైల్వే ట్రాక్ పైన ఉన్నట్టు గుర్తించి, ఆ ప్రాంతానికి వెళ్లి ఆ మహిళల ప్రాణాలను రక్షించారు. మహిళకు కౌన్సిలింగ్ ఇచ్చి కుటుంబ సభ్యులకు అప్పచెప్పారు. తమ బిడ్డ ప్రాణాలను కాపాడిన పోలీసులకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఓ మహిళా ప్రాణాలను కాపాడిన సిఐ ఆంజనేయులు, సిబ్బందిని శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ వి. రత్న అభినందించారు.

# ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం వహించవద్దు

## -సచివాలయాలను తనిఖీ చేసిన మున్సిపల్ చైర్మన్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం శాసన సభ్యులు నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు గురువారం హిందూపురం మున్సిపల్ పరిధిలోని 20, 23, 28వ వార్డు సచివాలయాలను మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఇందులో భాగంగా సచివాలయ రికార్డులను పరిశీలించారు. అనంతరం సచివాలయం సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించి, పన్నుల వసూలు, సంక్షేమ పథకాలు, ప్లానింగ్ అప్రూవల్స్ తదితర అంశాలపైన చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రజల వచ్చే వచ్చే ఫిర్యాదులపై ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. నిర్లక్ష్యం లేకుండా సచివాలయాల్లో విధులు నిర్వహించాలన్నారు. సమయపాలన పాటించాలని, సచివాలయంకి వచ్చిన ప్రజలతో మర్యాదపూర్వకంగా మాట్లాడాలని సచివాలయం సిబ్బందికి తెలియజేశారు.

# సత్ప్రవర్తనతో మెలగాలి - ఉపకారాగారాల్లో కులవివక్షకు తావు లేదు

## జిల్లా న్యాయాధికారి సంస్థ కార్యదర్శి శివప్రసాద్ యాదవ్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



కారాగారాల నుండి బయటకు వెళ్లిన తర్వాత సత్ప్రవర్తలతో మెలగాలని జిల్లా న్యాయాధికారి సంస్థ కార్యదర్శి శివప్రసాద్ యాదవ్ సూచించారు. గురువారం స్థానిక ఉపకారాగారాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపకారాగార రికార్డులను పరిశీలించారు. అనంతరం ఉపకారాగార అధికారి హనుమన్నతో జైలులో ఉన్న నిందితుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఏ ఏ కేసుల్లో నిందితులుగా ఉన్నారు, ఎప్పటినుండి కారాగారంలో ఉంటున్నారు, న్యాయవాదులు ఉన్నారా లేదా అన్న విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కారాగార గదులు, నిత్యావసరాలు తదితర వాటిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్షణికావేశంలో తప్పులు చేసి జైళ్లకు వచ్చి ఇక్కడ నుండి వెళ్ళిన తర్వాత సత్ప్రవర్తనతో మెలగాలన్నారు. తరచూ తప్పులు చేసి జైళ్లకు రావడం వల్ల ఆర్థిక ఇబ్బందులతోపాటు కుటుంబ గౌరవం కూడా దెబ్బతింటుందని తెలిపారు. ఆర్థికంగా వెనుకబడి ఉండి న్యాయవాదులను ఏర్పాటు చేసుకోలేని నిందితులు వివరాలను తెలియజేస్తే ఉచిత న్యాయ సహాయం అందజేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. అదే విధంగా కారాగారంలో ఎవరైనా కుల వివక్షత ప్రదర్శిస్తుంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. కారాగారంలో అందరూ సమానమేనని, ఇక్కడ ఎలాంటి తేడాలు ఉండమన్నారు. అలా ఎవరైనా వ్యవహరిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకోనున్నట్లు ఆయన హెచ్చరించారు. 18 ఏళ్లలోపు, 70 ఏళ్లు దాటిన నిందితులు ఎవరైనా ఉపకారాగారంలో ఉంటే వెంటనే తెలియజేయాలన్నారు. అనంతరం నిందితులతో వైద్యం, ఆహారం, ఉపకారాగార అధికారుల ప్రవర్తన తదితర అంశాలపై అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాజశేఖర్, న్యాయవాదులు సిద్దు, సదాశివరెడ్డి, సంతోషి కుమారి, మురళి, అంజనమ్మ, లోక్ అదాలత్ సిబ్బంది హేమావతి, శారద పాల్గొన్నారు.

# ఆరోగ్యకరమైన నోటితో ఆత్మగౌరవం -ఘనంగా ప్రపంచ నోటి ఆరోగ్య దినోత్సవం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ఆరోగ్యకరమైన నోటి ద్వారా ఆత్మగౌరవం పెంపొందుతుందని శ్రీ సత్యసాయి జిల్లా ఇండియన్ డెంటల్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ భూపాళః విజయబాబు పేర్కొన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వాసుపత్రి దంత విభాగంలో ప్రపంచ నోటి ఆరోగ్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం మార్చి 20వ తేదీన ప్రపంచవ్యాప్తంగా ప్రపంచ నోటి దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతుందన్నారు. జరుపుకుంటారు. ప్రతియేటా ఏదో ఒక నినాదంతో ముందుకెళ్లడం జరుగుతుందని, ఈ ఏడాది "సంతోషకరమైన నోరు ఒక సంతోషకరమైన మనస్సు" అదే నినాదంతో ముందుకెళుతున్నట్లు తెలిపారు. ఇది నోటి ఆరోగ్యం, మానసిక శ్రేయస్సు మధ్య సంక్లిష్ట సంబంధాన్ని పెంచుతుందన్నారు. ఆరోగ్యకరమైన నోరు ఆత్మగౌరవాన్ని పెంచుతుందని,ఆరోగ్యకరమైన, నమ్మకంగా ఉండే చిరునవ్వు మానసిక శ్రేయస్సు జీవన నాణ్యతను మెరుగు పరుస్తుందని ఆయన తెలిపారు. నోటి ఆరోగ్యం, మానసిక శ్రేయస్సు మధ్య సంబంధాన్ని కాదనలేనిదని, మంచి నోటి ఆరోగ్య అలవాట్లకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. క్రమం తప్పకుండా దంత సంరక్షణ పొందడం ద్వారా మానసిక ఆరోగ్యాన్ని, జీవన నాణ్యతను మెరుగుపరచుకోవచ్చని పేర్కొన్నారు.మంచి నోటి ఆరోగ్య అలవాట్లను పాటించడం వల్ల ఒత్తిడి తగ్గుతుందని తెలియజేశారు. క్రమం తప్పకుండా బ్రషింగ్, ఫ్లాసింగ్, దంత తనిఖీలు నోటి ఆరోగ్యానికి సంబంధించిన ఒత్తిడి తగ్గించడంలో సహాయపడతాయని, ఏవైనా చిన్న సమస్యలను సైతం నిర్లక్ష్యం చేయకుండా చూసుకోవాలని సూచించారు. అనంతరం చికిత్స నిమిత్తం వచ్చిన తంతలో బాధితులకు పేస్టు, బ్రష్ ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బాబా ఫక్రుద్దీన్, డాక్టర్ అపర్ణ, డాక్టర్ ప్రేమ్ కుమార్, సాంకేతిక సహాయకులు లోకేష్, చైతన్య, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# స్టేడియంకు వైఎస్ఆర్ పేరు తొలగించడం దుర్మార్గం-ప్రజా నేత వైయస్సార్

## -వైకాపా నియోజకవర్గ ఇన్చార్జ్ దీపిక

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ఎన్నో ఏళ్ల క్రితం మృతి చెందిన రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రజా నేత అని, ప్రజల గుండెల్లో ఆయన్ను చెరిపి వేయడం ఎవరి తరం కాదని హిందూపురం నియోజకవర్గ వైకాపా ఇన్చార్జ్ దీపికా వేణు రెడ్డి పేర్కొన్నారు. గురువారం వైకాపా కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ, విశాఖపట్నం క్రికెట్ స్టేడియం కు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి పేరును కూటమి ప్రభుత్వం తొలగించడం దుర్మార్గమైన చర్యగా పేర్కొన్నారు. రాజశేఖర్ రెడ్డి మృతి చెంది ఎన్నో ఏళ్ళు గడిచినప్పటికీ ప్రజల మనసులో చిరస్థాయిగా నిలిచిన మహానేతగా పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వైయస్సార్సీపి నేతలను వేధించడమే కాకుండా, చివరకు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత పేరును కూడా మరిపించాలని చూస్తోందని, అది ఎవరితరం కాదన్నారు. ఆయన పాలించిన కేవలం 5 సంవత్సరాలలోనే ప్రతి పేద గుండె చప్పుడు తెలుసుకుని బడుగు, బలహీన వర్గాల బాధలను అర్థం చేసుకొని ఎన్నో సంక్షేమ పథకాలను అందించి, వారి బాధలను తీర్చిన ఏకైక వ్యక్తి వైయస్సార్ అన్నారు. అటువంటి వ్యక్తి పేరును తొలగించడం దుర్మార్గమైన దుశ్చర్య అని, అదేవిధంగా వైయస్సార్ జిల్లాగా ఉన్న పేరును కూడా తొలగించారని, తొలగించిన పేరును వెంటనే యాధావిధిగా పెట్టాలని ఆమె డిమాండ్ చేశారు. గతంలో సీతకొండ వ్యూ పాయింట్ కు వైఎస్ఆర్ పేరు తొలగించారు, విశాఖ ఫిలిం నగర్ క్లబ్ లాన్ కు వైఎస్ఆర్ పేరు తొలగించారని పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉమ్మడి విశాఖ జిల్లాలో అనేక చోట్ల వైఎస్ఆర్ విగ్రహాలు ధ్వంసం చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలందరూ గమనిస్తున్నారని, సరైన సమయంలో గుణపాఠం తప్పదన్నారు. వైకాపా నాయకులను వేధించడం, రాజశేఖర్ రెడ్డి పేర్లు తొలగించడం వంటి నీచ సంస్కృతిని మానుకొని ప్రజాపాలనపై దృష్టి సారించాలని ఆమె హితవు పలికారు.

# దళితులపై దాడులు చేయడం తగదు-సబ్ ప్లాన్ నిధులతోనే దళిత వాడల అభివృద్ధి సాధ్యం

## -కెవిపిఎస్ జిల్లా సర్వసభ్య సమావేశంలో నాయకులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్




రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి దళితులపై దాడులు పెరిగాయని, దళితులపై దాడులు చేయడం తగదని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి రమణ, సిపిఎం జిల్లా నాయకులు జెడ్.పి. శ్రీనివాసులు పేర్కొన్నారు. పట్టణంలోని సిఐటియు కార్యాలయంలో గురువారం అన్నమయ్య అధ్యక్షతన కేవీపీఎస్ జిల్లా సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దళితుల పైన దాడులు, అత్యాచారాలు, ఇళ్లను కూల్చి వేయడం లాంటివి ప్రతిరోజు ఏదో ఒక ప్రాంతంలో జరుగుతూనే ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. తాజాగా గోరంట్ల మండలం బూదిలిలో జరిగిన సంఘటనే నిదర్శనం అన్నారు. దళితులకు ఉపాధి కల్పించకుండా అనేక రకాలుగా ప్రభుత్వం ఇబ్బందుల పాలు చేస్తోందని పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు పూర్తి అవుతున్నప్పటికీ దళితుల సంక్షేమం కోసం ఏ ఒక్క పథకాన్ని సైతం తీసుకురాలేదని మండిపడ్డారు. దళితుల సంక్షేమం కోసం కేటాయించిన నిధులను సైతం పక్కదారి పట్టించి ఆర్థికంగా, సామాజికంగా ఎదగనివ్వకుండా కూటమి ప్రభుత్వం అణగదొక్కాలని చూస్తోందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గా ఉన్న సమయంలో దళితులు అనేక పోరాటాలు చేయడంతో పాటు అసెంబ్లీని ముట్టడించి ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ సాధించుకోవడం జరిగిందన్నారు. ఈ నిధులు సైతం సక్రమంగా వినియోగించడం లేదన్నారు. వీటిని దళిత వాడల అభివృద్ధి కోసం వినియోగిస్తే అన్ని దళిత వాడలు అభివృద్ధి చెందుతాయన్నారు. ఎస్సీ, ఎస్టీలు అభివృద్ధి చెందాలంటే ఆయా కార్పొరేషన్లకు కేటాయించిన నిధులను సక్రమంగా వారికి అందే విధంగా చూడాలన్నారు. ప్రభుత్వం దళితవాడలను విస్మరిస్తే, ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఆర్ డి టి సంస్థ దళితవాడలను గుర్తించి అభివృద్ధి చేస్తూ ఉంటే సహకరించాల్సిన ప్రభుత్వం ఆ సంస్థకు వచ్చే నిధులను సైతం అడ్డుకోవడం దుర్మార్గమన్నారు. వెంటనే దళిత వాడల అభివృద్ధికి నిధులు, కార్పొరేషన్లకు నిధులను కేటాయించి దళిత సంక్షేమాని కోసం వినియోగించకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున దశల వారి ఉద్యమాలను చేపడతామన్నారు. ఈ సమావేశంలో నాయకులు యోగానంద్, రామాంజనేయులు, చౌడప్ప, నరసింహులు, రాయుడు, మంజు, కిరణ్, జ్యోతి, సరస్వతి, శశికళ, గంగమ్మ, అనితమ్మ, చంద్రమ్మ, రత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మహిళ ప్రాణాలు రక్షించిన హిందూప్పురం పోలీసులు -అభినందించిన ఎస్పీ

ప్రజాభూమి, హిందూపురం టౌన్



తన భర్త చనిపోయిన సమయంలో వచ్చిన బీమా సొమ్ము కుటుంబ సభ్యులు తనకు ఇవ్వలేదని బాధతో మనస్థాపం చెందిన ఓ మహిళ రైల్వే ట్రాక్ పై ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించగా హిందూపురం ఆప్ గ్రేడ్ పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి ప్రాణాల నుండి రక్షించారు. ఇందుకు సంబంధించి హిందూపురం రూరల్ అప్ గ్రేడ్ సీఐ ఆంజనేయులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. లేపాక్షి కి చెందిన ఓ మహిళ తన భర్త ప్రమాదంలో మరణించినప్పుడు వచ్చిన పరిహారం డబ్బులను వారి కుటుంబ సభ్యులు మొత్తం తీసుకున్నారని, అయితే ఆ డబ్బులు తన జీవనోపాధి ఇవ్వాలని కోరగా వారు ఆ డబ్బులు ఇచ్చేందుకు నిరాకరించారు. దీంతో మనస్థాపం చెందిన ఆ మహిళ ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకుంది. హిందూపురం రైల్వే స్టేషన్ దగ్గరకు వచ్చి మహిళ తన తల్లికి మొబైల్ లో నేను ఆత్మహత్య చేసుకుంటు న్నాను, నా గురించి ఎవరూ వెతక వద్దు, నా బిడ్డ జాగ్రత్త అని మెసేజ్ చేసి సెల్ స్విచ్ ఆఫ్ చేసిందివెంటనే తల్లి లేపాక్షి పోలీసులును సంప్రదించగా స్టేషన్ లో విధులలో ఉన్న కానిస్టేబుల్ సాయి వెంటనే హిందూపూర్ రూరల్ ఆప్ గ్రేడ్ సిఐ ఆంజనేయులు కి సమాచారం అందించారు. వెంటనే 15 నిమిషాల్లో సెల్ లాస్ట్ సిగ్నల్ ద్వారా రైల్వే ట్రాక్ పైన ఉన్నట్టు గుర్తించి, ఆ ప్రాంతానికి వెళ్లి ఆ మహిళల ప్రాణాలను రక్షించారు. మహిళకు కౌన్సిలింగ్ ఇచ్చి కుటుంబ సభ్యులకు అప్పచెప్పారు. తమ బిడ్డ ప్రాణాలను కాపాడిన పోలీసులకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఓ మహిళా ప్రాణాలను కాపాడిన సిఐ ఆంజనేయులు, సిబ్బందిని శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ వి. రత్న అభినందించారు.

# నియోజకవర్గంలో కొత్త పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తాం

## -రాజకీయ పార్టీల సమావేశంలో జెసి అభిషేక్ కుమార్

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం నియోజకవర్గ వ్యాప్తంగా కొత్త పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని జాయింట్ కలెక్టర్, అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నికల అధికారి అభిషేక్ కుమార్ పేర్కొన్నారు. గురువారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో రాజకీయ పార్టీల సమావేశం జరిగింది. నూతన పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, జాబితా సవరణ తదితర అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో చర్చించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, పోలింగ్ కేంద్రాలలో 1300 పైగా ఉన్న ఓటర్ల పోలింగ్ కేంద్రాలను విభజించి కొత్త పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. స్వచ్ఛందంగా ప్రతి ఒక్కరూ ఓటర్ కార్డుకు ఆధార్ అనుసంధానం చేసుకోవాలని సూచించారు.

18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని, ఓటరు నమోదుకు ఫారం-6, ఓటు తొలగింపుకు ఫారం-7, సవరణలకు ఫారం-8 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు. అలాగే ప్రతి ట్రాన్స్ జెండర్ ఓటరుగా నమోదు చేసుకోవాలని తెలియజేశారు. నూతన పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, ఓటర్ ఆధార్ అనుసంధాలపై రాజకీయ పార్టీల నాయకులు అంగీకరించారు. సమావేశంలో తహసిల్దార్ వెంకటేష్, మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు, లేపాక్షి తహసిల్దార్ సౌజన్య లక్ష్మి, డిప్యూటీ తాసిల్దార్ మైను ద్దీన్, ఎన్నికల సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ రెడ్డి, మండల రెవెన్యూ ఇన్స్ పెక్టర్ అమరేంద్ర, రెవెన్యూ సిబ్బంది, ఎన్నికల సిబ్బంది, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.



## రాయలసీమ అభివృద్ధి ము ఖ్యమంత్రికి ప్రాధాన్యత కలిగిన అంశం కావాలి మిషన్ రాయలసీమను అమ లు చేయాలి డిసిపిఏ ఎన్ డి విజయ జ్యోతి

ప్రజా భూమి, కడప సిటీ :



రాయలసీమ సమగ్ర అభివృద్ధి కి ముఖ్యమంత్రి ప్రాధాన్యత ఇవ్వాలని కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎన్.డి.వి జయ జ్యోతి గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడా నికి తాగునీరు,సాగునీరు, వి ద్య, ఆరోగ్య రంగాలు, ఉపాధి, వ్యవసాయం,పండ్ల తోటల సా గు వంటి కీలక రంగాలకు తక్ష ణ ప్రాధాన్యత ఇవ్వాలని ఆమె డిమాండ్చేశారు.రాయలసీమను విత్తన రాజధానిగా ప్రకటిం చి,కర్నూలులో హైకోర్టు బెంచ్ ను వెంటనే ఏర్పాటు చేయాల ని ప్రభుత్వాన్ని కోరారు. అదేవి ధంగా, కియా, ఇసుజు వంటి ప్రధాన కంపెనీలను ఆకర్షించి రాయలసీమను ఆటోమొబైల్ హబ్‌గా మార్చాలని సూచించా రు.రాయలసీమ పారిశ్రామిక అభివృద్ధికి విస్తృతమైన అవ కాశాలు ఉన్నాయని పేర్కొం టూ,చెన్నై-బెంగళూరు పారిశ్రా మిక కారిడార్‌ను రాయలసీమ ప్రధాన నగరాలకు అనుసంధా నం చేయడం ద్వారా పారిశ్రా మిక క్లస్టర్‌ను అభివృద్ధి చేయా లని ఆమె పేర్కొన్నారు. 2024 ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం 'మిషన్ రాయల సీమ'ను అమలు చేయాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాయలసీమ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు ముఖ్యమంత్రి తక్షణ చర్యలు తీసుకుని ఈ ప్రాంతాన్ని అభి వృద్ధి చెందిన ప్రాంతంగా మా ర్చాలని ఎన్ డి విజయ జ్యోతి విజ్ఞప్తి చేశారు.

## నోరు సుబ్రతే మానసిక శ్రేయస్సు డీఎంహెచ్ ఓ డాక్టర్ కె నాగరాజు

ప్రజా భూమి, కడప సిటీ :



ఇరవై మూడు ఈరవై ఈరవై యిదువ తేదీ ప్రపంచ నోటి పరిశుభ్రత దినో త్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖఅధికారి డాక్టర్ కే.నాగరాజు మాట్లా డుతూ "నోరు శుభ్రంగా, ఆరోగ్యంగా ఉంటే మానసిక శ్రేయస్సు బాగుం టుంది" అనే నినాదముతో ప్రతిరోజు మూ డుసార్లు దంతములను సుబ్ర పరుచుకోవాలని,తాజా కూర గాయలు, పండ్లు ఆహారముగా తీసుకోవాలని చెప్పారు. ఈ కా ర్యక్రమమునకు డి ఐ ఓ డాక్టర్ ఉమామహేశ్వర కుమార్,డి పి ఎం యు డాక్టర్ శశి భూషణ్ రె డ్డి,ప్రోగ్రాం ఆఫీసర్స్ పాల్గొన్నా రు.

## కియా సిరోస్ ఎస్ యు వి కొంత మోడల్ కార్ ని ప్రారంభించిన చాపాటి లక్ష్మి నారాయణ రెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల:




పోరుమామిళ్ల లోని అంబేద్కర్ సర్కిల్ నందు కడప హెూషిక్ కియా షోరూం వారు కియా సిరోస్ కార్ జిల్లా ప్రధాన కార్యదర్శి చాపాటి లక్ష్మి నారాయణ రెడ్డి, కడప జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు చాపాటి సాయి నారాయణ రెడ్డి చేతులమీదుగా గురువారం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార కమిటీ ఆధ్యక్షులు రాజీవ్ భాషా, గణేష్, కియా సేల్స్ మేనేజర్ విజయ్ , నవీన్, హరి, రాజా తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో నీటి సమస్య తలెత్తకుండా చేయడమే లక్ష్యం మున్సిపల్ కమిషనర్ రాముడు

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలో నీటిసమస్య తలెత్తకుండా చూడడమే మున్సిపాలిటీ లక్ష్యమని కమిషనర్ రాముడు అన్నారు. ఈ సందర్భంగా గురువారం బయమ్మ తోట లో ఉన్న మోటార్ బోర్ రిపేర్ చేయించడం జరుగుతుందని,రిపేర్ చేయించ డం పూర్తి కాగానే చిన్నన్న రూముల తదితర ప్రాంతా లకు నీటి సమస్య తలెత్తకుండా ఉంటుంద న్నారు. ఎండాకాలం ప్రారంభం కావడంతో మున్సి పాలిటీ ప్రజలు నీటిని ఎక్కువ వృధా చేయకుండా పొదుపుగా వాడుకోవాలన్నారు.

## ఆదరణ పథకంపై సమావేశం

ప్రజాభూమి పోరుమామిళ్ల:



ప్రభుత్వం బిసి వర్గానికి చెందిన కులవృత్తులు, చేతి వృత్తిదారులకు ఆదరణ పథకానికి ప్రభుత్వం అందించే సహకారాన్ని వినియోగించుకోవాలని ఎంపీడీవో ఆర్ రమణారెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఆయా కులవృత్తులు, చేతివృత్తుల సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఆదరణ పథకంలో భాగంగా అందించే సామాగ్రిపై సలహాలు సూచనలు తీసుకున్నారు. మండలంలోని అన్ని పంచాయతీలకు చెందిన నాయి బ్రాహ్మణ, రజకులు, వడ్డెరలు, మత్స్యకారులు, చేనేతలు, స్వర్ణకారులు, కమ్మరి, కుమ్మరి, మేదర, వడ్రంగి, కార్పెంటర్లు, బేల్దారులు, వాల్మీకి, బోయ, కల్లుగీత కార్మికులు, ఎలక్ట్రీషియన్లు, ప్లంబర్లు తోపాటు అన్ని వర్గాల బీసీ నేతలు సమావేశానికి హాజరయ్యారు. ఆయా వృత్తులకు అవసరమైన పరికరాలలో సంఘ నాయకులు వివరించారు. వీటన్నింటినీ ప్రభుత్వానికి నివేదిక రూపంలో అందచేస్తామని ఎంపీడీవో తెలియజేశారు.

## వేసవి తాపాన్ని తట్టుకునేందుకు కూల్ వాటర్ ఫ్రిడ్జ్ ఏర్పాటు

ప్రజాభూమి ఒంటిమిట్ట:



స్థానిక సచివాలయం వద్ద ఏర్పాటుచేసిన మినరల్స్ కూల్ వాటర్ ఫ్రిడ్జ్ చలివేంద్రం గురువారం ఈవోపీఆర్డి కె ఆర్ ఎంప్రసాద్ సర్పంచ్ సుజాత లు ప్రారంభోత్సవం చేశారు దాతలు యాపరాల నారాయణమ్మ తులసీ జ్ఞాపకార్థం వారి వారసులు నర్సింహులు మినరల్ కూల్ వాటర్ ఫ్రిజ్ ను విరాళం ఇచ్చారు దాతను ఈ సందర్భంగా సన్మానించారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రజల కోసం ఉపయోగపడే ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుధాకర్ మాజీ సర్పంచ్ నరసింహులు ఒంటిమిట్ట చెరువు ఆయకట్టు వైస్ చైర్మన్ కట్టా యానాదయ్య తదితరులు పాల్గొన్నారు

## రంజాన్ తోఫా పంపిణీ చేసిన ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల



పోరుమామిళ్ల పట్టణంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నందు బద్వేలు పట్టణంలోని మాస్క్ కమిటీ అధ్యక్షులు షేక్ అల్లాబకాష్ ఆధ్వర్యంలో దాదాపు 500 మందికి ముస్లిం నిరుపేదలకు రంజాన్ పండగకు కావలసిన నిత్యం వస్తువులు మరియు బియ్యం తదితర సామాగ్రిని ఉచితంగా ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి చేతులమీదుగా పంపిణీ చేయడం జరిగింది అనంతరం ఆయన మాట్లాడుతూ మహనీ యుడైన మహ్మద్ ప్రవక్త ద్వారా దివ్య ఖురాన్ ఆవిర్భవించిన ఈ రంజాన్ మాసంలో నెల రోజులపాటు ఎంతో నియమ నిష్ఠలతో ముస్లిం సోదరులు కఠిన ఉపవాస వ్రతం ఆచరించి అల్లాహ్ కృపకు పాత్రులవు తారని మరియు క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం ఇచ్చే గొప్ప సందేశం అని ఆయన అన్నారు. ముస్లింలు అతిపవిత్రం గా భావించే రంజాన్ మాసంలో వారు అనేక దైవకార్యాలు చేస్తారని, ప్రతిరోజూ ఐదు సార్లు ప్రత్యేక ప్రార్థనలు జరుపుతారని, ఈ నెలలోనే అల్లా దైవదూత ద్వారా ఖురాను ఆకాశం నుంచి పంపించారని ముస్లింల నమ్మకం అని ఆయన పేర్కొన్నారు. మనిషిలోని చెడు భావాల్ని, అధర్మాన్ని, ద్వేషాన్ని రూపు మాపుతూ మానవాళికి హితాన్ని బోధించే పండుగ రంజాన్ అని ఎమ్మెల్సీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ అల్లా బకాష్ మాస్ కమిటీ ప్రెసిడెంట్ షేక్ మహబూబ్ బాషా ప్రెసిడెంట్ సరిటాల మౌలాలి 14వ వార్డు ఇన్చార్జ్ మాస్ కమిటీ సెక్రటరీ షేక్ షఫీ బద్వేల్ మైనారిటీ అధ్యక్షుడు షేక్ కరీముల్లా ఏవన్ సప్లయర్స్ షేక్ ఇంతియాజ్ షేక్ బావాజీ షేక్ షరీఫ్ ఉమా ట్రావెల్స్, మండల కన్వీనర్ సి. భాష, ఎంపీటీసీలు ఇషాక్, ముత్తుజ, జిల్లా ప్రచార విభాగ అధ్యక్షులు రాజీవ్ భాష జిల్లా ఆర్గనైజేషనల్ సెక్రెటరీ రాళ్లపల్లి నరసింహులు, జిల్లా ప్రధాన కార్యదర్శి చాపాటి నారాయణరెడ్డి, బద్వేలు వైసిపి 14వ వార్డు ఇన్చార్జి పరిటాల మౌలాలి, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు పొదిలి మస్తాన్ (మనీ) వార్డు మెంబర్,హుస్సేన్ పీరా, భాష, సయ్యద్, జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు సాయి నారాయణ రెడ్డి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణకు క్యాబినెట్ తీర్మానం చేయడం పట్ల ముఖ్యమంత్రికి ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల అభినందనలు

ప్రజాభూమి పోరుమామిళ్ల:



ఎస్సీ వర్గీకరణపై అధ్యయనానికి నియమించిన ఏక సభ్య కమిషన్ నివేదికను రాష్ట్ర క్యాబినెట్ ఆమోదించడం హర్షనీయమని మాదిగ ఉద్యోగుల సమాఖ్య జాతీయ కమిటీ సభ్యులు ఓబులాపురం శోభన్ కుమార్ పేర్కొన్నారు. క్యాబినెట్ తీర్మానంలో మాల, మాదిగ మంత్రులు, ఎమ్మెల్యేలు ఏకాభిప్రాయంతో అంగీకరించడం శుభ పరిణామమన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 59 ఎస్సీ ఉపకులాలకు వారి జనాభా నిష్పత్తి ప్రకారం 15 శాతం రిజర్వేషన్ ను న్యాయబద్ధంగా కేటాయించడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. ఎస్సీ ఎ - రెల్లి ఉప కులాల ప్రజలకు 1శాతం, బి గ్రూప్ మాదిగ, ఉప కులాలకు 6.5 శాతం, సి గ్రూప్ వ ా ల , ఉపకులాలకు 7.5 శాతం గా పంచడం జరిగిం దన్నారుఈ విధానం అంబే ద్కర్ స్ఫూర్తి కి నిదర్శనం అని తెలిపారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ రాష్ట్రాన్ని యూనిట్ గా తీసుకొని విద్యా, ఉద్యోగ, సంక్షేమ రంగాల్లో అమలు చేయడం హర్షనీయమ న్నారు. వర్గీకరణ అమలు అయ్యేంతవరకు అన్ని విభాగాల్లో ఉద్యోగ నియమకాలు నిలుపుదల చేయాలని సూచించారు. అలాగే వర్గీకరణ ప్రక్రియ పూర్తయ్యేంత వరకు ఉద్యోగులకు ప్రమోషన్ లో రిజర్వేషన్లు వెంటనే నిలుపుదల చేయాలని కోరారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణకు తీర్మానం చేసి, జాతీయ ఎస్సీ కమిషన్ అనుమతికి పంపాలని విజ్ఞప్తి చేశారు. జాతీయ ఎస్సీ కమిషన్ రిపోర్ట్ వచ్చిన వెంటనే ఎస్సీ వర్గీకరణకు చట్ట బద్ధత కల్పించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఎస్సీ వర్గీకరణ కోసం 30 ఏళ్ళ నుండి సుదీర్ఘ పోరాటం చేసి మాదిగ, ఉపాకులాల ప్రజలను తీరాలకు చేర్చిన పద్మశ్రీ మంద కృష్ణ మాదిగకి యావత్ మాదిగ జాతి తరుపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు.

## తాగునీటి సమస్యను పరిష్కరించండి: మున్సిపల్ కమిషనర్ కు కాంగ్రెస్ నాయకుల వినతి

ప్రజాభూమి, పులివెందుల




పులివెందుల పట్టణములో ని కొన్ని వార్డులలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ రాముడు కు ఆయన కార్యాలయంలో గురువారం కాంగ్రెస్ పార్టీ నాయ కులు వేలూరు శ్రీనివాస్ రెడ్డి, కేతిరెడ్డి తిరుపాల్ రెడ్డి లు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భం గా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వేసవి కావడంతో పట్టణ కొన్ని వార్డులలో మంచినీటి సమస్య విలయతాండవం చేస్తుందని కమిషనర్ కు ఆయన వివరించారు. పట్టణ కొన్ని వార్డ్ లలో ప్రజలు నీటి కోసం జాగారం చేస్తే కానీ బిందెడు నీళ్లు దొరకడం కష్టంగా ఉందన్నారు. ముఖ్యంగా పేదలు నివాస ముంటున్న ప్రాంతాలలో తాగునీటి సమస్య గురించి పట్టించుకోలేదన్న విషయం తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. 2004 లో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక పులివెం దుల పట్టణ ప్రజలకు 24 గంటలు తాగునీరు అందించాలని సంకల్పించారన్నారు. ఈ క్రమంలో అప్పట్లో సింహాద్రిపురం మండలం నక్కలపల్లి వద్ద సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును ఏర్పాటుచేసి అక్కడి నుంచి స్థానిక ధ్యాన్ చంద్ క్రీడామైదానంలో క్లోరినేషన్ ట్యాంకు ఏర్పాటు చేయించారన్నారు. క్లోరినేషన్ ట్యాంక్ నుంచి పట్టణ పరిధిలో మూడు ప్రాంతాలలో ఉపరితల జలాశయాలను ఏర్పాటు చేశారన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలు ఫలించడంతో పట్టణ ప్రజలు కూడా అప్పట్లో హర్షం వ్యక్తం చేశారన్నారు. ఇటీవల కాలంలో సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ వద్ద వివిధ సాంకేతిక కారణాలు లోపించడంతో తాగునీటికి అంతరాయం ఏర్పడి నట్లు అధికారులు వెల్లడించారన్నారు. కానీ ప్రస్తుత సమయంలో పలు వార్డులలో తాగునీటి సమస్య ఉందని తెలిపారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కా రం చూపాలని కమిషనర్ను కోరారు. వారు తెలి పిన విషయం పై కమిషనర్ కూడా సానుకూలం గా స్పందించినట్లు వారు వెల్లడించారు.

## ప్రజల ఇంటి వద్దకు ఆటోలలో రేషన్ బియ్యం అందించాలి

### ఎండాకాలం మొదలైంది,క్యూలైన్లలో నిలబడి వడదెబ్బ తగిలే అవకాశాలున్నాయి ఆర్డీవోకు కాంగ్రెస్ పార్టీ నాయకులు వినతి

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల నియోజకవర్గ,మండల, మున్సిపాలి టీ ప్రజలకు ప్రభుత్వం అందించే రేషన్ బియ్యాన్ని ఇంటి వద్దనే అందించాలని ఆర్డీవో చెన్నయ్య ను కాంగ్రెస్ పార్టీ పులివెందుల నియోజకవర్గ ఇన్చార్జ్ మూలంరెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి, మండల అధ్యక్షు లు అనిల్ కుమార్ రెడ్డిలు గురువారం ఆర్డిఓ కార్యాలయంలో కలసి వినతి పత్రాన్ని అందజేసి వివిధ రకాల సమస్యల గురించి చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు అందిం చే రేషన్ బియ్యాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఇంటి వద్దకు అందిస్తున్నారని పులివెందుల నియోజకవర్గం లో మాత్రమే అలా చేయడం లేదని వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని,ఎండాకాలం ప్రారంభమైం దని వృద్ధులు, వికలాంగులు ఇబ్బందులకు గురవుతున్నా రన్నారు. అలాగే డీకేటి పట్టాలకు సంబంధించి ధనికులు పేదలను బినామీలుగా పెట్టుకుని ప్రభుత్వ భూములను సొంతం చేసుకుం టున్నారని వాటినీ పరిశీలించి తగిన చర్యలు తీసుకొని పేదలకు అందివ్వాలని కోరారు. పులివెందులమున్సిపాలిటీలో చాలాచోట్ల ప్రభుత్వ స్థలాలను ఆక్రమించారని వాటిపైన తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు .వారు తెలిపిన సమస్యలపై ఆర్డిఓ చెన్నయ్య స్పందించి తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అంత ముందుగా ఆర్డీవోను వారు దుష్యాల్వాతో సత్కరించారు. ఈ కార్యక్రమములో పులివెందుల నియోజకవర్గ బీసీ నాయకులు నాగరాజు పాల్గొన్నరు.

## తైక్వాండోలో మహబూబ్ భాషా కుఆల్ ఇండియా పోలీస్ గేమ్స్ లో కాంస్య పథకం

ప్రజాభూమి పోరుమామిళ్ల:






పోరుమామిళ్ల తైక్వాండో క్లబ్ నాయబ్ రసూల్ శిష్యుడైనటువంటి షేక్ మహబూబ్ బాషా కు అల్ ఇండియా పోలీసు లో కాంస్య పథకం సాధించడం సంతోషకరమని నాయబ్ రసూల్ పేర్కొన్నారు. చిన్నప్పటి నుంచి నాయిబ్ రసూల్ మాస్టర్ దగ్గర తైక్వాండో నేర్చుకుని స్పోర్ట్స్ కోటాలో పోలీస్ ఉద్యోగం సాధించారు. ఆంధ్రప్రదేశ్ పోలీస్ టీంలో తైక్వాండో కోచ్ గా ఉన్నారు, ఈ నెల 2 వ తేది నుండి 6 వ తేది వరకు పంజాబ్ రాష్ట్రం లోని జలంధర్ లో జరిగిన మొదటి అల్ ఇండియా పోలీసు ఫెన్సింగ్ చాంపియన్ షిప్ నందు పాల్గొన్న షేక్ మహబూబ్ బాషా కాంస్య పతకం సాధించడం జరిగింది. ఆల్ ఇండియా పోలీసు గేమ్స్ లో మహబూబ్ భాష కు పథకం రావడం మన రాష్ట్రానికి , పోలీసు శాఖకు , గర్వకారణం అని రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్త అభినందించారు, మహ బూబ్ బాషా మన కడపజిల్లా పోరుమామిళ్ళ తైక్వాండో క్లబ్ నుంచి ఈ ఘనత సాధించినందుకు కడప జిల్లా తైక్వాండో సెక్రటరీ నాయబ్ రసూల్, మరియు పోరుమామిళ్ల సీనియర్ ప్రేయర్స్ అందరూ అభినందించారు.

## మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కలిసిన మాజీ ప్రభుత్వ సలహాదాలను నాగార్జున రెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల



విజయవాడలోని తాడేపల్లిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆఫీసు నందు పార్టీ అధ్యక్షులు మరియు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున్ రెడ్డి తన అమెరికా పర్యటన గురించి అక్కడ ఉన్న తెలుగు ఎన్నారైలువైఎస్ఆర్ పార్టీ అభిమానులతో పది రాష్ట్రాలలో వారితో కలిసి సమావేశంలో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకొని వారు చెప్పిన సలహాలను సూచనలను.వైయస్ జగన్మోహన్ రెడ్డికి తెలియజేయడము జరిగింది. అమెరికాలోని ఎన్ఆర్ఐలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓటమిని జీర్ణించుకోలేక పోతున్నారని పలు అనుమానాలను వ్యక్తం చేయడం జరిగిందని. దేశంలో ఏ రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రి చేయని అభివృద్ధి సంక్షేమ పథకాలను గత ఐదు సంవత్సరాల్లో ఎలక్షన్లకు ముందు ఇచ్చిన నవరత్నాల కార్యక్రమాలను పూర్తిగా నెరవేర్చడం జరిగిందని సచివాలయ వ్యవస్థను. విద్యా వ్యవస్థను. వైద్యానికి సంబంధించి ఆరోగ్యశ్రీని 25 లక్షలకు పెంచడం.రైతులకు గిట్టుబాటు ధర కలిగే విధంగా ప్రభుత్వమే కొనుగోలు చేయడం పార్టీలకు కులాలకు మతాలకు ప్రాంతాలకు అతీతంగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఇవ్వడం జరిగిందని .ఇప్పటి కూటమి ప్రభుత్వం ఎలక్షన్లకు ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను ఏ ఒక్కటి నెరవేర్చలేదని. అమెరికాలోని తెలుగు ఎన్నారైలు తెలియజేయడం జరిగింది జగనన్న పుట్టినరోజు వేడుకలు అమెరికాలో ఘనంగా జరుపుకోవడం జరిగిందని . అట్లాంటా. చార్లెట్. లో నేను స్వయంగా వారితో కలిసి పాల్గొనడం జరిగిందని. ఆయన అన్నారు.

## జిల్లా హాస్పిటల్ ను సందర్శించిన భారతీయ జనతా పార్టీ నాయకులు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురంలో ఏరియా జిల్లా వైద్యశాలను భారతీయ జనతా పార్టీ నాయకులు విజిట్ చేయడం జరిగింది. దానిలో భాగంగాజాతీయ కౌన్సిల్ మెంబర్ గౌరవనీయులు శ్రీమతి శాసనాల సరోజినీ , వైద్యశాల సూపర్డెంట్ తో కొన్ని విషయాలను పొందుపరచడం జరిగింది. వేసవికాలం వచ్చింది మీరు. పేషెంట్లకుఎలాసదుపాయాలు కల్పిస్తున్నారు అదేవిధంగా డాక్టర్స్ ,గాని క్లినిక్ చేసే సిబ్బంది కానీ, సకాలంలో వస్తున్నారా, అలాగే ఓపి రోజుకు ఎంత నడుస్తుంది, సూపర్డెంట్ దగ్గర ఆరా తీయడం జరిగింది, సూపర్డెంట్ ఆ విషయాల.సానుఅనుకూలంగా, స్పందించడం ,జరిగింది . అలాగే అక్కడి పేషంట్లతో భోజనాలు సదుపాయాల గురించి మాట్లాడి తెలుసుకోవడం జరిగింది .ఈ కార్యక్రమంలో సీనియర్నాయకులు జిల్లా సెక్రెటరీ మురిబోయిన చిన్నయ్య జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి మద్దెల లక్ష్మీదేవి అలాగే.శ్రీధర్పైసానినాగేశ్వరరావు,పరమేశ్వరన్ గప్రముఖ జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు. కడియం రామయ్య కార్యక్రమంలోపాల్గొన్నారు.

## మహిళలు అవని డిపాజిట్ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

### డిసిసి బ్యాంక్ మేనేజర్ కె.సంకీర్తనశ్రీ..!

ప్రజాభూమి, చంద్రగిరి



జిల్లా కేంద్ర సహకార బ్యాంకు కొత్తగా తీసుకొచ్చిన అవని డిపాజిట్ పథకం మహిళలకు ఒక వరమని తిరుపతి జిల్లా, చంద్రగిరి డిసిసి బ్యాంక్ మేనేజర్ సంకీర్తనశ్రీ అన్నారు. గురువారం ఆమె మీడియా సమావేశంలో మాట్లాడుతూ అవని డిపాజిట్ పథకం కేవలం మహిళలకు మాత్రమే వర్తిస్తుంద న్నారు. ఈ పథకంలో డిపాజిట్ చేసుకున్న వారికి డిసిసిబి అత్యధికంగా 8.30 శాతం బ్యాంకు వడ్డీ చెల్లిస్తుందన్నారు. అదే సీనియర్ సిటిజన్ మహిళలకు అయితే 8.40 శాతం వడ్డీ వస్తుంది అన్నారు. అవని డిపాజిట్ పథకం కాలపరిమితి 333 రోజులుగా బ్యాంకు యాజమాన్యం నిర్ణయించిందని పథకంలో కనిష్ట డిపాజిట్ 10,000 నుంచి స్వీకరిస్తామని ఆమె తెలిపారు. తమ బ్యాంకులో అవని డిపాజిట్ పథకంలో డిపాజిట్ సొమ్ముకు డిసిసిబి ఇన్సూరెన్స్ రక్షణ కూడా కల్పిస్తుందన్నారు. డిపాజిట్ స్వీకరణ మార్చి 7వ తేదీ నుంచి ప్రారంభమైందని పథకానికి 2025 మార్చి 31 తుది గడువు అని ఆమె వివరించారు. ఈ పథకంలో డిపాజిట్ చేసి అత్యధిక వడ్డీని కోరారు. అవని డిపాజిట్ పథకాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## సబ్ కలెక్టర్ కార్యాలయంలో నందు సిపిఎం ఆధ్వర్యంలో నిరసన

### కోర్టు సెంటర్లో రాస్తారోకో. నిర్వహించిన సిపిఎం నాయకులు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టును పూర్తిచేసి 2026 సంవత్సరం వరద సీజన్ నాటికి వెలుగొండకు నీరు ఇవ్వాలి. వెలుగొండ ప్రాజెక్టుకు బడ్జెట్ సవరించి 2000కోట్లు కేటాయించాలి ఒక్కొక్క పిడిఎఫ్ కు 20 లక్షల రూపాయలు ఆర్&ఆర్ ప్యాకేజి చెల్లించాలి.కటాఫ్ తేదీని ఎత్తివేసి ప్రాజెక్టు నీరు వదిలే నాటికి 18 సం।లు నిండిన యువతీ, యువకులకు అందరికీ ఆర్&ఆర్ ప్యాకేజి తోపాటు ఇంటి స్థలాలు యివ్వాలి.గజిట్ నోటిఫికేషన్ ప్రకారం అన్ని గ్రామాల నిర్వాసితులకు ఏకపర్యాయం. ఆర్&ఆర్ ప్యాకేజి చెల్లించాలి.అవార్డు పూర్తి అయిన అనంతరం పెండింగులో వున్న పిడిఎఫ్ కుటుంబాలను అవార్డు పాస్ చేయాలి.ముప్పు గ్రామాలలో మౌళిక.సౌకర్యాలుకల్పించాలి.2013 భూసేకరణ చట్టాన్ని అమలు చేయాలి.మార్కాపురం జిల్లా కేంద్రంగాఏర్పాటుచేయాలిమార్కాపురం మెడికల్ కాలేజీ పూర్తి చేసి ప్రభుత్వంలో ఆధీనంలో నడపాలి

## ఉపాధి పనులను పరిశీలించిన ఎం.పీ.డీ.ఒ

ప్రజా భూమి ముద్దనూరు



మండల పరిధిలో ని నల్లబల్ల పంచాయతీలో జరుగుతున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి పనులను గురువారం ఎంపీడీవో ముకుందారెడ్డి పరిశీలించారు. ఇందులో భాగంగా ఆయన మాట్లాడుతూ మాస్టర్లు పక్కాగా ఉండాలని అలాగే కొలతలలో తేడాలు ఉండకూడదు అని సంబంధిత సిబ్బందితో అన్నారు. ఈ ఫార్మా పండ్ పనుల వల్ల వర్షాకాలంలో నీరు నిలువ చేరి గ్రామ సంబంధిత పశువులకు అలాగే సమీపంలో ఉన్న బోర్లకు నీరు చేరి భూగర్భ నీటి శాతం పెరిగే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరభద్రుడు. ఎస్ఆర్పి కాంతయ్య. ఉపాధి ఏ పీ ఓ ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు ఉన్నారు.

## ఆంధ్రప్రగతి బ్యాంకు ఆధ్వర్యంలో దొంగనోట్లపై అవగాహన

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలోని బిఎస్ఎన్ఎల్ కార్యా లయం సమీపంలో గురువారం గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాలయం సూచనల మేరకు పులివెందు ల మెయిన్ బ్రాంచ్ ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్లు కిషోర్ కుమార్ రెడ్డి,శశిధర్, తాత్కా లిక ఉద్యోగి మహేశ్వర్ గుప్తా లు ప్రజలకు 500 రూపాయల నోట్లపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 500 రూపాయలు నోటు తీసుకునేటప్పుడు ఏ విధంగా గుర్తించాలని ప్రజలకు వారు సూచించారు. అనుమానం వస్తే వెంటనే వారిపై పోలీసులకు సమాచారం ఇవ్వాల న్నారు. 500 నోట్లు తీసుకునేటప్పుడు ఒకటికి రెండుసార్లు చూసుకొని తీసుకోవాలన్నారు. పట్ట ణంలో దొంగనోట్లు ఎక్కువగా చలామణి అవుతున్న నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో నారాయణస్వా మి,చెన్నారెడ్డి, బాల అశ్వర్థ రెడ్డి, హరికుమార్, పాల్గొన్నారు.

## కాటమరాజు దేవస్థానాన్ని సందర్శించిన సబ్ కలెక్టర్

### సబ్ కలెక్టర్ వెంకట త్రి నాగ్ శాలువతో సత్కరించిన పి ఎల్ పి యాదవ్

ప్రజాభూమి మార్కాపురం



సబ్ కలెక్టర్ కాటంరాజు ఆలయ సందర్శన కార్యక్రమానికి హాజరై ఈనెల 29వ తేదీ జరగనున్నటువంటి శ్రీ కాటమ రాజు తిరునాళ్ల ఏర్పాట్ల గురించి వారికి వివరించడం జరిగింది.ఆలయ కమిటీ చైర్మన్ పల్లె బోయిన వెంకటరాజు యాదవ్ తిరునాళ్ల సందర్భంగా వివిధ శాఖల అధికారులచే తిరుణాలను కట్టు దిట్టమైన ఏర్పాట్లను నిర్వహించుటకు అధికారులకు సూచనలు ఇవ్వమని తగు సహాయం చేయమని సబ్ కలెక్టర్ ని కోరడమైనది తిరుణాల సంద ర్భంగా వైద్య ఆరోగ్యశాఖ వారిచే వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయించాలని వచ్చినటువంటి భక్తులకు డీహైడ్రేషన్ వంటి సమస్యలు గానీ మరేదైనా సమస్యలువచ్చినప్పుడు తక్షణమే స్పందించేలాగా చూడాలని కోరారు.ఆలయ కమిటీ బాధ్యులు పిన్నిక లక్ష్మీప్రసాద్ యాదవ్ ఆలయ పరిసర ప్రాంతాల్లో కోనేటిలో ఆర్డబ్ల్యూఎస్ డిపార్ట్మెంట్ వారిచే ఏర్పాటు చేయించాలని విద్యుత్.శాఖవారిచే ఇప్పటి ఎరగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ఎలక్షన్ బాబు సహకారంతో ఏర్పాటు చేయబడినటు వంటి విద్యుత్ స్తంభాలు లైటింగ్ వ్యవస్థతో పాటు సెల్ఫోన్ టవరు లేని సమస్యను సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకురావడం జరిగింది. సుమారు లక్షల మంది భక్తులు హాజరయ్యే ఈ తిరుణాలకు నీటి ఎద్దడిది లేకుండా తగువిధంగా సహకరించమని ఆర్టీసీ బస్సు సౌకర్యంతో పాటు వస్తున్నటువంటి వందలాది వాహనాలకు పార్కింగ్ ఏర్పాటు చేయుటకు ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారితో మాట్లాడి తగువిధంగా సహాయం చేయమని వారిని కోరడమైనది.అదేవిధంగా భవిష్యత్తులో వెలుగొండ జలాలు వచ్చిన పిమ్మట ఇప్పటివరకు వస్తున్నటువంటి సుంకేసుల కల్నతుల దారి ఉపయోగంలో ఉండదని కావున సబ్ కలెక్టర్ ప్రత్యేక చొరవతో చిన్న దోర్నాల నుండి కాటంరాజు దేవాలయానికి వచ్చే దారిని పునర్ నిర్మించే విధంగా తగు చర్యలు గైకొనాలని కోరారు.అనంతరం సబ్ కలెక్టర్ వెంకట త్రివినాద్ ని ఆలయం లోపలికి తోడుకొని వెళ్లి గంగమ్మ తల్లికి కాటమరాజు స్వామికి వారిచే పూలమాల వేయించడం అయినది. పూజాధికాలు నిర్వహించిన తర్వాత వెంకట్ రాజు యాదవ్,పి ఎల్ పి యాదవ్ బుర్రి చిన్న వెంకటేశ్వర్లు యాదవ్,పల్లెబోయినా గోపాల్ యాదవ్, నాగం వెంకటేష్ యాదవ్ లుదుస్సాలువాలతో, పూలమాలతో సబ్ కలెక్టర్ గారిని ప్రత్యేకంగా సత్కరించారు. అనంతరం సబ్ కలెక్టర్ వెంకట త్రినాధ్ మాట్లాడుతూ తిరునాళ్ళ కు సంబంధించి సంబంధిత శాఖ అధికారులతో. మాట్లాడి అన్నివిధాల సహకరిస్తానని తెలిపారు.

## అర్హులైన వికలాంగుల పెన్షన్లు తొలగించకండి

### సూపర్డెంట్ కు వినతి పత్రం అందజేసిన వైఎస్ఆర్సిపి అధ్యక్షులు చాగలేటి భాస్కర్

ప్రజాభూమి, పులివెందుల



1983 నుండి వికలాంగుల పెన్షన్ పొందుతున్న అవయ వాలులేని అభాగ్యుల కడుపు కొట్టరాదని, రీవెరిఫికేషన్ పేరుతో దివ్యాంగులను వేధిస్తే, వారిపక్షాన తాముపోరాటం కొనసాగిస్తామని, వైఎస్ఆర్సిపి దివ్యాంగుల విభాగం పులివెందుల నియోజకవర్గ అధ్యక్షులు చాగలేటి భాస్కర్ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిసూపరింటెండెంట్ డా శ్రీనివాస్ ను గురువారం కోరివికలాంగుల సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో పలువురు దివ్యాంగులు కలిసి ఆయనకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ నిజమైన వికలాంగుల పెన్షన్ తొలగిస్తే, దివ్యాంగుల ప్రయోజనాలకు భంగం కలిగిస్తే చట్టం సెక్షన్ 91, 92 ప్రకారం వైద్యులపై చర్యలు తీసుకునే అవకాశం ఉందని ఆయన అన్నారు. బోగస్ వికలాంగులను తొలగిస్తే తమకు ఎటువంటి అభ్యంతరం లేదని, ఆవిషయంలో డాక్టర్లకు తమ సంపూర్ణసహకారం ఉంటుందని తెలిపారు.అర్హులకు అన్యాయం చేస్తేతాముఉద్యమిస్తామని తెలిపారు. రీవెరి ఫికేషన్ చేస్తున్న కొంతమంది వైద్యులు దివ్యాంగులను భయాం దోళనకు గురిచేస్తూ, వారి ఆత్మ గౌరవం దెబ్బతినేలా వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. దివ్యా%శీ%గుల మనోభావాలకు భంగం కలిగించరాదని, ప్రస్తుత రీవెరి ఫికేషన్లో భోగస్ సర్టిఫికెట్ అని తేలిన పక్షంలో, గతంలో ఆ ఫేక్ సర్టిఫికెట్ ఇచ్చిన వైద్యులకు వికలాంగుల హక్కుల చట్టం ప్రకారం మూడు సంవత్సరాల జైలుశిక్ష, జరిమానా విధించాలని అన్నారు. మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాలో వారి రిజిస్ట్రేషన్ రద్దుచేయాలని డిమాండ్ చేశారు. పక్షవాతం కాళ్లు, చేతులు విరిగి, రాడ్లు వేయించుకున్న వాళ్ళు, ఒక కన్ను కోల్పోయిన పాక్షిక అంధులు, నిజమైన చెవుడు ఉన్నవారు, మానసిక వికలాం గుల పెన్షన్లు మానవతా దృక్పథంతో తొలగించరాదని కోరారు. ఆసుపత్రికి వస్తున్న వికలాంగులకు త్రాగునీటి సదుపాయం, వీల్ చైర్, అల్పాహారం ఇతర సౌకర్యాలు కల్పించాలని కోరారు. వైకల్య పరీక్షలకు హాజరయ్యే వైద్యులు సమయపాలన పాటించేలా చూడాలని, రీవెరిఫికేషన్ కోసం కడప, ప్రొద్దుటూరు ఆసుపత్రులకు రెఫర్ చేస్తున్న దివ్యాంగులకు ప్రయాణం భత్యం, దినభత్యం చెల్లించాలని, అర్హులైన దివ్యాంగుల పెన్షన్లు తొలగిస్తే వారి పక్షాన తాము పెద్దఎత్తున పోరాట కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.ఇందుకు సూపరిం డెంట్ సానుకూలంగా స్పందించిన ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ శ్రీనివాస్, నిజమైన వికలాంగుల పెన్షన్లు, వారి సదరం సర్టిఫికెట్లు తొలగించడం జరగదని, గతంలో భోగస్ సర్టిఫికెట్లు తెచ్చుకున్న వారిని మాత్రమే ఏరివేస్తున్నామని, అర్హులకు అన్యాయం ఎప్పటికీ జరగదని హామీ ఇచ్చారు. అంతకు ముందుగా వికలాంగుల హక్కుల చట్టం 2016 దర్శకాల పుస్తకాన్ని ఆయనకు అందజేశారు.ఈ కార్యక్రమం లో ఆసుపత్రి సిబ్బంది సూర్యనారాయణ, వెంకటసుబ్బయ్య నాగరాజు, చంద్ర, రామకృష్ణ ,సాయి, సుధాకర్, రోశిరెడ్డి బాబు, వికలాంగులసంఘం నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అదనపు ఆర్థిక సహాయం గృహ నిర్మాణం

### -ఎస్సీ ఎస్టీ బీసీలకు లబ్దిదారులకు అదనపు ఆదాయం

ప్రజాభూమి, వేముల



వేముల మండల కేంద్రంలోని స్థానిక హౌసింగ్ కార్యాలయం నందు హౌసింగ్ డి ఈ రమణారెడ్డి గురువారం మండలంలోని ఇంజనీర్ అసిస్టెంట్లతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా డిఈ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అదనపు ఆర్థిక సాయం గృహ నిర్మాణ ఎస్సీ, బీసీ లబ్దిదారులకు రూ.50 వేలు, ఎస్టీ లబ్దిదారులకు రూ.75 వేలు అదనపు ఆర్థిక సహాయం అందించినట్లు ఈ అంశంపై విలేకరుల సమావేశం లో వివరించారు.ఈ సందర్భంగా హౌసింగ్ ఏఈ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ ఇళ్ళ నిర్మాణాలకు సంబంధించి డిసెంబర్ 10, 2024 తర్వాత నిర్మాణంలో పురోగతి లో ఉన్న ఇళ్లకు సంబంధించిన లబ్దిదారులకు అదనపు ఆర్థిక సాయం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం జి. ఓ . ఆర్టీ నెం .09 తేదీ 10-03-2025 ద్వారా ఉత్తర్వులు జారీ చేసిందని వేముల మండల వ్యాప్తంగా హౌసింగ్ పథకం కింద 101 ఎస్సీ,ఎస్టీ,బీసీ లబ్దిదారులు ఉన్నారని, ఇందులో 44 మంది ఎస్సీ లు, 55 మంది బీసీ లు,2 మంది ఎస్టీ లు అర్హత కలిగిన వాళ్ళు ఉన్నారని తెలిపారు.మండల వ్యాప్తంగా ఇంజనీరింగ్ అసిస్టెంట్ లు, హౌసింగ్ ఇన్చార్జి లు లబ్ధిదారుల ఇంటింటికి తిరిగి రాష్ట్ర ప్రభుత్వం అందచేస్తున్న అదనపు ఆర్థిక సాయం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్,ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి కొత్త పైపులు ఏర్పాటు- సమస్యలపై దృష్టి సారిస్తాం

### - టిడిపి మండల ఉపాధ్యక్షుడు వీరభద్ర

ప్రజాభూమి, వేంపల్లె



వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తడంతో స్థానిక పంచాయతీ పరిధిలోని ఆయా ప్రాంతాల్లో తాగునీరు అందక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో గురువారం ప్రియాతోట పరిధిలో నీటి సరఫరా కొత్త పైపులను టిడిపి మండల ఉపాధ్యక్షుడు పసుపులేటి వీరభద్ర తన సొంత నిధులతో ఏర్పాటు చేశారు. అలాగే తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని, ఈ విషయాన్ని తమ నేత బిటెక్ రవి దృష్టికి తీసుకెళ్లామని, త్వరలోనే తాగునీటి సమస్య శాస్వత పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చిరంజీవికి జీవిత సాఫల్య పురస్కారం

### – హర్షం వ్యక్తం చేసిన దాసరి రవిశంకర్

ప్రజాభూమి, వేంపల్లె



యునైటెడ్ కింగ్డమ్ పార్లమెంటు అందించిన జీవిత సాఫల్య పురస్కారం పద్మ విభూషణ్ బిరుదాంకితులు చిరంజీవి కి మరింత కీర్తి ప్రతిష్టలు పెంచిందని జనసేన పార్టీ పులివెందుల నియోజకవర్గ సీనియర్ నేత డా దాసరి రవిశంకర్ ఒక ప్రకటనలో చిరంజీవికి శుభాకాంక్షలు తెలిపారు. సాధారణ మధ్య తరగతి ఎక్సైజ్ కానిస్టేబుల్ కొడుకుగా సామాన్య జీవితం మొదలు పెట్టి స్వశక్తి, స్వయంకృషి తో కళామతల్లి దీవెనలతో తెలుగు సినిమా రంగంలో మెగాస్టార్ గా ఎదిగి నాలుగున్నర దశాబ్దాలుగా ప్రపంచ వ్యాప్తంగా అభిమానులను అలరించారని అన్నారు. . తాను ఎదగడమే కాకుండా, తన కుటుంబంతో పాటు ఎంతో మందికి ప్రత్యక్షంగాను పరోక్షంగాను సహాయం, సహకారాలు అందించారని చెప్పారు. మెగా బ్రదర్స్ ఆలోచనా విధానమే తమకు స్పూర్తి దాయకమని దాసరి రవిశంకర్ తెలిపారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని అవార్డులు అందుకోవాలని ఆకాంక్షించారు.

## ప్రాథమిక విద్యా కేంద్రాలుగా తీర్చిదిద్దడమే లక్ష్యం

### - ఐసిడిఎస్ సూపర్వైజర్ డా.స్వర్ణలత

ప్రజాభూమి, వేంపల్లె



అంగన్వాడీ కేంద్రాలను పూర్వ ప్రాథమిక విద్యా కేంద్రాలుగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ఐసిడిఎస్ సూపర్వైజర్ డా.స్వర్ణలత అన్నారు. గురువారం స్థానిక జడ్పీ ఉర్దూ పాఠశాలలో అంగన్వాడీ కార్యకర్తలకు మూడు రోజుల పాటు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తలు తమ శక్తి సామర్థ్యాన్ని పెంచుకొని విధుల్లో నైపుణ్యాన్ని ప్రదర్శించాలని కోరారు. అలాగే పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్యకు కావాల్సిన విధానాన్ని బోధించాలని సూచించారు. సూపర్వైజర్ హసీన మాట్లాడుతూ తల్లి పాలు, లోప పోషణ గురించి, పిల్లల సంరక్షణపై అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమం ద్వారా పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్య నాణ్యమైన ప్రమాణాలతో బోధన చేయాలని, వీరి వయసుకు తగిన దృఢంగా ఉంచేందుకు ఆటలను కూడా నేర్పించాలని సూచించారు.ఈకార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ప్రసాద్, సూపర్వైజర్ నాగరత్న పాల్గొన్నారు.

## హెల్మెట్ ధరించండి ప్రాణాలను కాపాడుకోండి

### ద్విచక్ర వాహనదారులకు అవగాహన కల్పించిన టూ టౌన్ ఎస్ఐ డా.రాజమోహన్.

ప్రజాభూమి,మార్కాపురం



మార్కాపూర్ పట్టణ పరిధిలోని ఎస్టేట్ సమీపంలో నేషనల్ హైవే 565 పై ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్.డ్రైవింగ్ లైసెన్స్ ఆర్సిలేని, ఇన్సూరెన్స్ వాహనదారులకు గురువారంన టూ టౌన్ ఎస్సై డాక్టర్ రాజమోహన్రావు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా టూ టౌన్ ఎస్ఐ డాక్టర్ రాజమోహన్రావు మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు పొరపాటున జరగరాని సంఘటన జరిగితే మిమ్మల్ని నమ్ముకున్న మీ కుటుంబాలు రోడ్డున పడే అవకాశం ఉంటుందని తెలిపారు. వాహనాదారులు తప్పకుండా హెల్మెట్,డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్క లిగిఉండాలని,లేనియెడల పొరపాటున ప్రమాదం జరుగితే ఏ ఇన్సూరెన్స్ కంపెనీలో కూడా క్లైమ్ చేయవని, రాజమోహన్రావు తెలిపారు. వాహనాలు నడిపేటప్పుడు అన్ని జాగ్రత్తలు తీసు కొని క్షేమంగా ఇంటికి చేరుకోవాలని సూచించారు. ఈ అవగాహన సదస్సులో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at Mohaneeswar Publications, D.No.30-251,WARDNO.4,BUDDAYAPALLY VILLAGE, CHINNACHOWK, YSRDISTRICT-516002, ANDHRAPRADESH.and Published from D.No.30-251,WARDNO.4,BUDDAYAPALLY VILLAGE, CHINNACHOWK, YSRDISTRICT-516002, ANDHRAPRADESH Editor :A.RAMAMOHANREDDY,CELL: 9502116677